# THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

**Friday, the 26th February, 1954.**

The House met in the Assembly Chamber, Kurnool, at half an hour past Nine of the clock, Mr. Speaker (The Hon. Sri N. Venkatramaiya) in the Chair.

## QUESTIONS AND ANSWERS.

### Starred Questions.

Mr. Speaker :—With regard to the questions taken over from yesterday, there will be no supplementary questions. The answers will be merely read. If I am to allow supplementary questions, then to-day's questions will not be finished; they will be unanswered and again they will have to be reneoed and recirculated. All this causes inconvenience.

The Hon. Sri N. Sanjeeva Reddi :—ఏమైన important questions ఉంటే answers చెప్పవచ్చుగాని మిగిలినవాటి కన్నిటికి answer చెప్పాలంటే సాధ్యంకాదు.

Mr. Speaker :—It is wholly to help members that I allow the answers to be read; it is at the request of the members that I do so. I cannot help if they are deprived of the right of putting supplementary questions. It is wholly to help members that I allow yesterday's questions to be taken up to-day. For I am not bound to do so. So, for those questions, the answers will be read. But, for to-day's questions, supplementary questions will be allowed.

Sri D. Seetharamayya :—ప్రశ్నలు వేసినటువంటి వారికైన supplementary questionsకు అవకాశమివ్వాలి. The Chair can allow one supplementary question on each of yesterday's questions.

Sri Pillalamarri Venkateswarlu :—ప్రశ్న వేసినటువంటివారికి కనీసము ఒక supplementary question వేయడానికైనా అవకాశ మివ్వాలని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :—I have no objection.

*Chemudu Estate employees*

* 161Q:—Sri K. Govinda Rao:—Will the Hon. the Minister for Land Revenue be pleased to state—

(*a*) when the estate of Chemudu of Anakapalli taluk, Visakhapatnam district was taken over by the Government;

(*b*) the scale of pay and dearness allowance given to the estate employees after abolition;

(*c*) whether the scale of pay and dearness allowance given to the estate employees of Chemudu differs from that of the other estates, similarly taken over in our State, and

(*d*) if so, why?

The Hon. Sri K. Koti Reddi:—[a] The answer is placed on the table of the House.

Sri Pillalamarri Venkateswarlu:-అధ్యక్షా, ఇక్కడ ఇచ్చినటువంటి సమాధానంలో "Pending such re-organisation, the employees can be paid only at the rates at which they were being paid by the landholders before the notified date etc., అని వున్నది. ఈ employers కు చాలా తక్కువ జీతాలిస్తున్నారు. ఈ re-organisation, చాలా ఆలస్యమయ్యే కారణము చేత, ఈ employees కు అనవసరంగా బాధపెట్టడం జరుగుతున్నది ఇది సరియని ప్రభుత్వము భావిస్తున్నదా! లేకపోతే వారి జీతాలను ప్రభుత్వ ఉద్యోగస్థుల జీతాలకు సమానంగా పంచడానికి వెంటనే ప్రభుత్వము ఏమైనా ఆలోచిస్తున్నదా!

The Hon. Sri K. Koti Reddi:—ఆ staff అందరికీ ఆవిధంగా ఇయ్యడానికి వీలులేదు. వారి capacity పట్టి ఉంటుంది. అటువంటివి re-organisation చేయడం జరుగుతుంది. అంతవరకు వారికి ముందు జీతాలనే ఇవ్వవలసియుంటుంది. Re-organisation పూర్తి అయిన తరువాత, గవర్నమెంటు scales, D. A. తో సమానంగా ఇస్తారు.

*Reforms in Jails.*

* 162 Q.—Sri T. Lakshminarayana Reddi:—Will the Hon. the Minister for Finance and Law be pleased to state—

(*a*) Whether the Government have any proposal to have one woman Sub-Inspector and a few constables and a separate sub-jail for women; and

(a) Vide Appendix at page 448 infra

(b) the reforms to be introduced in jails by the Andhra Government?

The Hon. Sri T. Viswanatham:—(a) The answer is in the negative.

(b) The Government are examining the recommenda tions made by the Jails Reforms Committee constituted by the Madras Government in 1950.

(a) women Sub-Inspectorsను చేయాలనే proposal ఏమీ లేదు.

(b) Jail Reforms Committee యొక్క recommendations అన్ని కూడ ఈ ప్రభుత్వము పరిశీలిస్తున్నారు.

Sri K. Krisnha Rao :—Women prisoners కు ప్రతి సబ్ జైలులోను వేరే cells గాని, separate accommodations గాని ఏర్పాటు చేస్తున్నారా.

The Hon. Sri T. Viswanatham :—వారికి accommodation వేరుగానే యుంటుంది.

*Fees for issue of medical certificates for opium addicts.*

*163 Q:—Sri K. Govinda Rao:—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state-

(a) whether the District Medical Officers are allowed to take any examination fees for issuing medical certificates for opium addicts for the continuation or enhancement of the previous quota and

(b) if so how much ?

The Hon. Sri D. Sanjivayya :— (a) The answer is in the affirmative.

(b) Rs. 16/—

ఈ ప్రశ్న మొదటి భాగమునకు "అవును". రెండవ భాగమునకు "రు 16-0-0".

*Grants for Radio sets to the Adult Education centres.*

* 164 Q.—Sri G. Yellamanda Reddy:—Will the Hon. the Minister for Education and Industries be pleased to state—

(a) Whether the Government consider to give half-grants for supplying radio sets to the Adult

Education Centres in the State in accordance with the recommendations of the Director of Public Instruction;

(*b*) if so, when; and

(*c*) if not, why?

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao :—(a) There are no proposals to give half grants for supplying Radio sets to Adult Education centres in the Andhra State.

(b) Does not arise.

(c) Originally such a proposal was considered by Composite State, but was dropped because the managements found it difficult to meet one half of the cost of the Radios.

(a) ఆంధ్ర ప్రభుత్వములో, వయోజన కేంద్రాలలో రేడియోలు పెట్టుకొనుటకుగాను ఈ ప్రభుత్వము, వాటియొక్క సగమువిలువను ఇవ్వవలెననే సూచనలు లేవు. (b) దీనికి సమాధానము అక్కరలేదు. (c) పూర్వము ఇటువంటి సూచన ఐక్య మద్రాసుప్రభుత్వము చాలా యోచన చేసింది. కాని మేనేజిమెంట్లు తక్కిన సగముభాగాన్ని భరించలేకపోయినందువల్ల ఆ ప్రశ్నను వదలివేశారు.

Sri C. V. K. Rao:— ఈ Adult education centres లో American literature ను విరివిగా పంచిపెడుతున్నారని తెలుస్తున్నది. దీన్నిగురించి మంత్రిగారు ఏమి సమాధానము యిస్తారు.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:— Adult education కు సంబంధించి నటువంటి literature ఒక అమెరికాదే కాదు రష్యా చైనా వారుగూడ పంపిస్తున్నారు.

*Grow More Food Campaign.*

*165 Q:—Sri S. Vemayya:-Will the Hon. the Minister for Land Revenue be pleased to state-

(a) whether the Grow More Food Campaign is in force in the current fasli and

(b) if not, the reasons therefor ?

The Hon. Sri P. Thimma Reddi:

(a) Yes.

(b) Does not arise

Sri S. Vemayya:— అయ్యా, ఈ G. M. F. campaign ప్రతి సంవత్సరము extend చేయడం జరుగుతున్నది. అది extend చేయడం లోను, ఫస్లీ అయిపోయేటప్పుడు ఆ ఉత్తరువులు క్రింద ఉద్యోగస్తులకు రావడం జరుగుతున్నది కాబట్టి, ప్రతిసంవత్సరం చేయుటకంటె ఒకేదఫా ఒక 5 సంవత్సరములు G. M. F. scheme ఉండేటట్లు construct చేస్తారా ?

The Hon. Sri P. Thimma Reddi:—ఈGrow More Food campaign Government of India వారు కొంత మొత్తమిస్తారు. అందువల్ల, ప్రతిసంవత్సరము వారికి ముందుగా కొన్ని స్కీములు పంపించి, దానికి డబ్బు ఇవ్వవలసి యుంటుందని చెప్పవలసియుంటుంది. అందువల్ల ఒకేమారు 5 సంవత్సరములకు స్కీము వేసి అడుగడానికి సాధ్యంకాదు.

### *Tax collection in Nellore Municipality.*

* 166 Q:—Sri K. Krishna Rao:- Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state-

(a) the percentage of current collections to the current demand of tax resources of Nellore Municipality as on 30-9-1951, 30-9-1952 and 30-9-1953;

(b) the percentage of current collection to current demand of non-tax resources of Nellore Municipality as on 30-9-1951, 30-9-1952 and 30-9-1953 and

(c) the total amount of tax resources that remained uncollected in Nellore Municipality under current and arrear demand as on 30-9-1951, 30-9-1952 and 30-9-1953 ?

The Hon. Sri P. Thimma Reddi :—

| | | | |
|---|---|---|---|
| (a) | 30-9-1951 | ... | 5·5 per cent if the demand subsequently settled is taken into considaration, otherwise it is 53·4 |
| | 30-9-1952 | ... | 3·9 |
| | 30-9-1953 | ... | 23·8 |
| (b) | 30-9-1951 | ... | 57·0 |
| | 30-9-1952 | ... | 56·7 |
| | 30-9-1953 | ... | 62·4 |

[26th February 1954

| | | | Current | Arrear. |
|---|---|---|---|---|
| (c) | 30-9-1951 | 2,70,951 including the demand fixed subsequently, otherwise it is. | 11,942 | 45,196 |
| | 30-9-1952 | | 2,77,425 | 2,69,363 |
| | 30-9-1953 | | 2,24,314 | 2,36,778 |

Sri K. Krishna Rao:— అయ్యా, ఇది చాలా తక్కువగా collect అయినది. గవర్నమెంటు ఇదివరకు administration report లో 27.4 అని చెప్పితే అది చాలా హెచ్చుఅని చెప్పేసి warn చేశారు. ఈవిధంగా తగ్గటానికి కారణముఏమిటి? అక్కడ అసలు house-holders ను rent-payers ను tax చెల్లించమని bills యిచ్చి అడగనే లేదు. వారి వోట్లు సంపాదించటానికి మూడు half years tax bills అసలు rate-payers కు serve చేయలేదు. వారివద్ద tax దండేందుకు ప్రయత్నమే చేయలేదు. దీనికి ప్రభుత్వ అనుమతించలేదా?

The Hon. Sri P. Thimma Reddi:— ఇక్కడ జరిగింది ఏమిటంటే, 1951 లో tax revision జరిగింది. దానిమీద 8 వేల revision petitions వచ్చాయి. వాటిని విచారణచేయడం నోటీసులు serve చేయడం, వాటిపైన తీర్మానాలు చేయడం జరుగుతూ వచ్చింది. కనుక 52-53 లో collections లేవు. ప్రస్తుతం ప్రజల పరిస్థితి చాలా హీనంగా ఉన్నది. అందువల్ల ఈ ఫస్లీ వసూళ్లుకూడా వెనుక పడడం జరిగింది

*Poramboke cultivation in Nellore district:*

* 168 Q.—Sri K. Krishna Rao : Will the Hon. the Minister for Land Revenue be pleased to state (a) the total extent of poramboke cultivation in Nellore district in fasli 1362; (b) the extent of such cultivation for which enhanced assessment was charged, and, (c) the average rate per acre at which enhanced assessment was charged?

The Hon. Sri K. Koti Reddi:—(a) The total extent of poramboke cultivation in Nellore district during fasli 1362 was Acs. 71,882·30.

(b) The extent of such cultivation for which enhanced assessment was charged was Acs. 225.92.

(c) The average rate per acre at which the enhanced assessment was charged was Rs. 4.

26th February 1954]

Sri K. Krishna Rao:—1361 వ ఫసలీలో average పైన ఎకరాకు రెండురూపాయల చొప్పున ఎక్కువచార్జి చేశారు. ఈ enhanced average assessment ఎందుకు జాస్తి అయినదో చెప్పగలరా ?

The Hon. Sri K. Koti Reddi:—Notice.

*Probationers in the Co-operative Department.*

* 169 Q.—Sri P. Venkatasubbiah: Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:-

(a) whether it is a fact that the declaration of probation of the subordinates of the Co-operative Department though satisfactorily completed is delayed; and

(b) if so, in how many cases there have been delays ior over one year in the cadres of Junior Inspectors, Senior Inspectors and Co-operative Sub Registrars in the State?

The Hon. Sri D. Sanjivayya :—(a) Yes, Sir. In these cases, the probation completed could not be declared as satisfactory as charges framed against them are pending disposal.

| | | |
|---|---|---|
| (b) | Co-operative Sub-Registrars | 2 |
| | Senior Inspectors | 2 |
| | Junior Inspectors | 5 |

Sri M. Veerabhadram :—Co-operative Sub-Registrars second language pass కావాలనివుందా ? ఎందుకు ?

The Hon. Sri D. Sanjivayya :— దానికి దీనికి ఏలాంటి సంబంధమువుందో నాకు తెలియదు.

*Rangers in the State.*

*171 Q.—Sri S. Vemaiah :— Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state—

(*a*) the number of Rangers; and

(*b*) the number of Harijans (in each category) among them in the State?

The Hon. Sri P. Thimma Reddi :—(a) 89.

(b) one (There is only one category of Rangers.)

(a) 89 మంది.

(b) 1 (ఒకే category కే రేంజర్లందరు చెందుతారు )

[26th February 1954

Sri S. Vemaiah :—హరిజనులను రేంజర్లుగా ఎక్కువ మందిని తీసికోడానికి ప్రభుత్వము ఆలోచిస్తోందా ?

The Hon. Sri P. Thimma Reddi :—తగిన హోదాగల హరిజనులువస్తే వారిని తిసికోడానికి ప్రభుత్వానికి ఎట్టి అభ్యంతరము లేదు.

*Gruel centres for weavers.*

* 172 Q.—Sri T. Lakshminarayana Reddi :—Will the Hon. the Minister for Land Revenue be pleased to state—

(*a*) the number of gruel centres opened in the whole State for weavers; and

(*b*) the number of gruel centres opened in Anantapur district ?

The Hon. Sri K. Koti Reddi:—

(a) 46
(b) 7

*174 Q.—Sri C. V. K. Rao :— Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether he declared on 19th November addressing a Conference of Ministers and departmental officers that he would not hesitate to scrap Prohibition; and

(b) If so, when he intends to put his word into effect ?

The Hon. Sri T. Prakasam:—

(a) What the Chief Minister observed on 19-11-1953, addressing a Departmental Conference, was that if the Department should be unable to enforce Prohibition strictly, for his own part, he would not hesitate to scrap the scheme.

(b) The Government have already decided to constitute a Committee to go into the question among others, of retention or otherwise of Prohibition and the matter will be further examined on receipt of the recommendations of the Committee.

Departmental conference ను ఉద్యోగుల అభిప్రాయము తెలుసుకోడానికి పెట్టాము. ఆ conference లో నేను చెప్పినమాట నిజమే. ప్రభుత్వము ప్రోహిబిషన్‌ను సరిగ అమలుజరుప లేకపోయినట్లైతే ప్రోహిబిషన్‌ను రద్దుచేయు డానికి సందేహించనని చెప్పాను. అది నా స్వంత అభిప్రాయము.

26th February 1954]

(b) ఒక కమిటీని ఇదివరకే వేసివున్నాము. వారి రెకమెండేషన్‌ను బట్టి ఏలా చేయవలసి వుంటుందో ఆలా చేస్తాము.

Sri C. V. K. Rao:—రామమూర్తి కమిటీ రిపోర్టును Chief Minister గారు చదివారా? చదివినట్లయితే ఆకమిటి ప్రొహిబిషన్ సరిగా అమలు జరుపబడడము లేదని చెప్పిన మాట వాస్తవముకాదా?

The Hon. Sri T. Prakasam.—ఇప్పుడు ఆలా అడుగకూడదు. అట్లు అడుగుటమీకు మంచిదికాదు. సమాధానము చెప్పుట మాకు మంచిది కాదు.

Sri K. Subba Reddi:-- కలెక్టర్ల conference లో Prohibition విషయములో వాండ్ల అభిప్రాయము ఏమిచ్చారు?

The Hon. Sri T. Prakasam :—Collectors' conferenceలో వాండ్ల అభిప్రాయము అడిగాము. చాలమంది వాండ్ల స్వంత అభిప్రాయాలను చెప్పారు. వాండ్ల అభిప్రాయాలను గురించి ప్రశ్నించడము మంచిదికాదు.

*Political Prisoners*

* 175 Q. Sri T. Lakshminarayana Reddi :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state: whether the Government have any proposal to release all prisoners convicted for political offences?

The Hon. Sri N. Sanjeeva Reddi :—There are no prisoners in this State convicted for political offences and the question of their release does not therefore arise.

ప్రస్తుతము రాజకీయఖైదీలు లేరు. అందువల్ల యీ question arise కాదు.

Sri C. V. K. Rao :—రాజకీయ ఖైదీలను మీరుసృష్టించుతారా?

The Hon. Sri N. Sanjeeva Reddi:—C. V. K. Rao గారికి ఆలాంటికోర్కెవుంటే.

*Tahsildars*

* 176 Q. Sri S. Vemiah:—Will the Hon. the Minister for Land Revenue be plessed to state :

(a) the number of Tahsildars in the State, and
(b) the number of Harijans out of them?

The Hon. Sri K. Koti Reddi :—Clause (a) 189
Clause (b) Nil

[26th February 1954

Sri S. Vemiah :—అయ్యా, హరిజనులు తహశీల్‌దార్లుగా లేరు. వాండ్లలో సమర్థులు లేరనా ?

The Hon. Sri K. Koti Reddi :—ఆలాగే వుంటుంది. లేక పోతే ఎందుకుండరు

*Kailasnadhaswami Temple in Nellore Taluk.*

*177 Q —Sri K. Krishna Rao:—Will the Hon. the Minister for Finance and Law be pleased to state—

(a) In the case of Sri Kailasanadhaswami temple in Brahmadevam, Nellore Taluk:—

Whether it is a fact that the auction for leasing the wet lands of the temple, was not conducted for the past 15 years and if so, why?

(b) whether it is a fact that 62 acres of wet land belonging to the temple was entrusted to the trustee of the temple on an annual lease of 18 puttis of paddy for the past 15 years;

(c) whether the accounts of the temple are audited every year during the past 15 years and whether any items of expenditure towards repair of the dilapidated temple, or on daily and annual ritual and festivities were incurred during the 15 years and if so, how much under each head; and

(d) the action taken by the Government and the commissioner for Religious Endowments, on the representations made about the Temple and its present position, by the inhabitants of the village?

The Hon. Sri T. Viswanatham:—(a) No. Prior to Fasli 1360, the lands in the possession of the trustee were being leased out by private negotiations on "madipalu" system i. e., for one half of the produce. Public auction was conducted for the purpose from Fasli 1360 onwards.

(b) No.

(c) No. The accounts of this temple were audited for the first time for fasli 1361. No appreciable amount was spent for the repairs of the temple or on daily and annual rituals and festivals.

(d) No complaint or representation was received prior to October 1952. A complaint was received from the villagers of Brahmadevam on 25-10-1952, and their complaint was received from Sri K. Krishna Rao, M. L. A. on

14-12-1952 and the matter was fully enquired into by the Assistant Commissioner, Nellore and instructions were issued to the trustee for conducting a public auction for the lease of the temple lands.

(a) 1360వ ఫసలీకి పూర్వం 15 సంవత్సరాలనుండి యీభూములు auctions వేయడంలేదు. Private negotiations వల్ల వచ్చినటువంటి ఆదాయములో సగం భాగం దేవాలయానికి వచ్చే మోస్తరుగ ఏర్పాటు చేసుకొని కౌలుకు యివ్వడం జరిగింది. 1360 వ ఫసలీనుంచి public auction వల్ల రాబడి వస్తున్నది.

(b) ట్రస్టీచేతులో 62 ఎకరాలవరకు ట్రస్టీకి అప్పగించారని ప్రశ్నలో చెప్పారు. అలా లేదు అని చెబుతున్నాను.

(c) 1361 ఫసలీ తరువాత account ల audit మొదలైనది. దేవాలయాల ఖర్చులకు పైగా హెచ్చుమొత్తం ఖర్చుకాలేదు.

(d) అక్టోబరు 52 పూర్వం ఎప్పుడూ కూడా complaint లేదు. 25-10-52 లో ఒక complaint వచ్చినది. ఆకంప్లయింటు ఒకటి, మరొక complaint, యిప్పుడు ప్రశ్న వేసిన మెంబరుద్వారా ఒక కంప్లయింటువచ్చినవి. అప్పుడు నెల్లూరు Assistant Commissionerయావత్తు కూడా చర్చచేసి పరిశీలించి అందుకు తగినటువంటి instructions అన్నీ కూడా trustee కి యివ్వడం జరిగింది. పబ్లికు auction కు ఏర్పాట్లు జరిగినవి.

Sri K. Krishna Rao :—62 ఎకరాల మాగాణీ భూములకు 18 పుట్లేనా మక్తావచ్చేది? 15 సంవత్సరాల నుండీ 62 ఎకరాలకు 18 పుట్లేనా పండింది? ఆఖరుకు 18 పుట్లు వచ్చినా, దాని ధర దాదాపు సంవత్సరానికి రు 3600 లు పైగానే వుంటునే, తక్కువ ఆదాయం వచ్చేదని మీరు ఎట్లు చెప్పగలుగుతున్నారు?

The Hon. Sri T. Viswanatham:—62 ఎకరాలలో 40 ఎకరాలు సాగుకు లాయికి గాలేదు. మిగతా దాంట్లో, చాల భాగం submerge అవుతోంది. మిగిలిన దానిమీదే రాబడివస్తుంది.

Sri K. Subba Reddi :—ఈ దేవస్థానం భూములు చాలా ఎక్కువవున్నాయి. అవి సక్రమంగా సాగక ఆదాయము తక్కువ

వస్తున్నది వీటిని ప్రభ  స్వాధీనం చేసుకుని అర్చకులకు జీతాలు యిస్తే రైతులకు భూమి  ఈవిషయం ప్రభుత్వం ఆలోచిస్తారా ?

The Hon. Sri Viswanatham :—ఇప్పటి రాబడి అర్చకుల జీతాలకే అయిపోయేలాగుంది. అయినప్పటికీ Executive officers ను వేయడం గురించి ఆలోచిస్తున్నాం.

Sri Pragada Kotaiah :—అధ్యక్షా, దేవస్థానం లెక్కలు ప్రభుత్వం నియమించిన ఆడిటర్లు తనిఖీచేస్తారా లేక private auditor తనిఖీచేస్తారా ! Private auditors చే తనిఖీ చేయించడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా ?

The Hon. Sri T. Viswanatham :—Private auditors , ను వేయడం సుఖదాయకం కాదని గవర్నమెంటు ఆడిటర్లను నియమించారు. వేయిరూపాయలకు పై బడిన ఆదాయంగల దేవస్థానం లెక్కలకు Auditor లను నియమించబడాలని public audit system వుండని మనవిచేస్తున్నను.

S. . Pundarikakshacharyulu:— ఈ దేవస్థానం కుడివరం హక్కు lease చేస్తే ఏమో స్తరుగా lease చేస్తారో పంతులు చెబుతారా?

The Hon. Sri T. Viswanatham :—Hindu Religious Endowments Act rules అచ్చువేసివున్నాయి. తమరు వాటినిపరిశీలించమని ప్రార్థిస్తున్నాను.

Sri K. Krishna Rao:—15 సంవత్సరాల క్రితంనుంచీ ఆదాయం కడిపోయివున్నది. అసలు దానికి వచ్చే అదాయం ఏమిటి ? ట్రస్టీకి ఎంత వినియోగపడింది, దీనిగురించి ఏమిచర్య తీసుకుంటారు?

The Hon. Sri T. Viswanatham :—తమరు పాతచరిత్రనే చెబుతున్నారు. ఇప్పుడు public auction వేసేటందుకు ఏర్పాట్లు జరిగాయని మనవి చేశాను. ఆదాయం ఎక్కువరావడంలేదు. Executive officers ను వేయడానికి ఆలోచిస్తున్నాం.

*Grant for the Backward Classes.*

*178 Q.—Sri Pragada Kotaiah :—Will the Hon'ble the Minister for Planning and Public Health be pleased to State:

(a) whether the Government of India have allotted a grant-in-aid of Rs. 2 lakhs to the combined Madras State for the welfare of the Backward Classes

(b) if so, whether the Government have taken steps to apportion the said grant between Andhra and Madras States;

(c) if so, the agreed basis for the apportionment and the share of the Andhra State therefrom.

(d) whether the Government have formulated schemes for the utilisation of the said grant towards the welfare of the Backward Classes ; and

(e) if so, what the details of the schemes are?

The Hon. Sri D. Sanjivayya :—(a) Yes, sir.

(b) to (e) : The matter is under consideration.

(a) అవును (b) - (c) : ఆలోచింపబడుతుంది.

Sri Pragada Kotaiah :—ఈ గ్రాంటు 53-54 కు చెందినది. 53-54 పూర్తి కావస్తున్నది కదా, యింకా ఎంతకాలం ఆలోచిస్తారు? ఎంతకాలంలో ఒక నిర్ణయానికి వస్తారో చెప్పగలరా? ప్రభుత్వానికి దీనిపై ఏవైనా ప్రణాళికలున్నవా?

The Hon. Sri D. Sanjivayya :—ఫలానా తేదీ అని చెప్ప లేను గాని యీ సంవత్సరం అంతమయ్యేలోగా త్వరగా నిర్ణయానికి వస్తామని హామీ యివ్వగలను.

Sri P. Pundarikakshacharyulu :—ఈ గ్రాంటు ఎంత? ఎంత వరకు దీనిలో ఖర్చయినది?

The Hon. Sri D. Sanjivayya :—ఇప్పుడు మన ఆంధ్ర రాష్ట్రానికి వచ్చే భాగం విషయంలో తగాయిదా లున్నాయి. అందుచేత డబ్బు లేదు. కనుక ఖర్చుకు వీలుండదు.

Sri C. V. K. Rao :—డబ్బు వారు యివ్వనంటారా?

The Hon. Sri D. Sanjivayya :—ఇవ్వమని చెప్పలేదు. కొన్ని విషయాలు యింకా పరిష్కారం కాలేదు.

Sri S. Narayanappa :—ఇప్పుడు మంత్రిగారు చెప్పిన ప్రకారం చాలకాలంనుంచి ఎన్నిసార్లు ప్రభుత్వమునకు మనవిచేసినా వెనుకబడిన జాతుల కాలేజి విద్యార్థులకు ముఖ్యముగా అనంతపురం కాలేజిలోని విద్యార్థులకు scholarships మంజూరు చేయలేదు. వెంటనే మంజూరు చేయించుతారా?

[26th February 1954

The Hon. Sri D. Sanjivayya:—వారు scholarships వుపయో గించుకుంటే తప్పకుండా యిస్తాం.

Sri Pragada Kotaiah :—జనాభా ప్రాతిపదికమీద పంచవలసిన సర్వసాధారణమైన యీవిషయంలో యింతకాలం వివాదం జరుగుతున్న దేమి ? ప్రభుత్వం యీడబ్బునుఖర్చుచేసే విషయంలో Backward Classes Advisory Committeeని constituteచేయడానికిఆలోచిస్తారా?

The Hon. Sri D. Sanjivayya:-ఇదిGovernment of India వారి grant. వారు grant యిచ్చినప్పుడే ఏ ఏ కులాలవారు backward కులాలో మొన్ననుచేసి ఆ కులాలవారికి మాత్రమే యీడబ్బును వినియోగించాలని సూచించారు ఆంధ్రదేశములో ఎరుకలు, ఏనాదులువున్నారు. ఈ 3 కులాలువారు ex-criminal tribes క్రిందికి వస్తారు. వారికి యీ డబ్బు యివ్వడానికి వీలులేదు.

Sri L. Lakshmanadas:—అధ్యక్షా, దేశంలో వెనుకబడిన జాతులలో చాలమంది ఆంధ్రదేశంలో వున్నారు. వారి అభివృద్ధికై ఎక్కువ గ్రాంటులను కేంద్రంనుండి అడుగుతారా ?

The Hon. Sri D. Sanjivayya:—అన్నింటికీ ఢిల్లీనేఅడుగుతాం. మీరంతా వ్రాయమంటే తప్పకుండా రాస్తాం.

Sri R. Siddanna Gowd :—ఎరుకలు ఏనాదులు backward classes లో లేరని వారికి అభివృద్ధికి సహాయం మానెదరా ?

The Hon. Sri D. Sanjivayya :—ఈ గ్రాంటు క్రింద మాత్రం ఖర్చుకాలేదు. ఎందుచేతనంటే వారి అభివృద్ధికి వేరే పద్దుక్రింద ఖర్చవుతుంది. వారు ex-criminal tribes క్రిందకు వస్తారు.

Sri Vavilala Gopalakrishnaiah :—ప్రత్యేకంగా ఎరుకలే backward classes కాకుండా ఇంకా అనేక backward classes వున్నాయి కనుక వాళ్ళందరికీ సౌకర్యాలు కల్పిస్తా రా ?

The Hon. Sri D. Sanjivayya :—గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు అందరికీ న్యాయం జరిగేటట్లు చూస్తాం

Sri Pragada Kotaiah:—అయ్యా, యింతకూ నా ప్రశ్నకు జవాబు యివ్వబడలేదు. ప్రభుత్వము Backward Classes Advisory Commission ను ఏర్పాటు చేస్తున్నదా ?

The Hon. Sri D. Sanjivayya :— వెనుకబడిన వారినిగురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. State వారీగా కాకుండా district level లో అన్నిరకాల backward classes ను బాగుచేయుటకు welfare work చేయడానికి ఆలోచిస్తున్నాం వారి development కి తప్పకుండా ఆలోచిస్తాం.

*Honours colleges in Rayalaseema*

*179 Q.—Sri M. R. Appa Rao :—Will the Hon. the Minister for Education and Industries be pleased to state — Whether there is any proposal to start Honours Colleges in Rayalaseema ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—The matter is under examination.

Sri T. Nagi Reddi:— రాయలసీమలో వున్న కాలేజీలలో, well-developed గా వున్న కాలేజి ఒకటి అనంతపురంలో వున్నది. ఆ కాలేజిలో Science department కూడా అభివృద్ధి అవుతూవచ్చినది. అందుచేత Post Graduate courses develop చేయటానికి రాయలసీమ విద్యార్థుల కుపయోగముగా, త్వరలో ఆలోచించి ఏర్పాటు చేయుటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :—రాయలసీమ విద్యార్థులకు యెంత వుపకారము యీప్రభుత్వము చేయడానికి సాధ్యము అవుతుందో, అంతతలపెడుతుంది ఇంతవరకు రాయలసీమ కాళాశాలలు మద్రాసు విశ్వవిదాలయములో చేరివుండటంవల్ల, యీ ప్రభుత్వముగాని ఆంధ్ర విశ్వ విద్యాలయముగాని యేమిచేయడానికి అవకాశము లేకుండా పోయింది. ఇకముందు రాయలసీమ కళాశాలలలోని విద్యార్థులకు యేమి చేయడానికి వీలవుతుందో ఆలోచించి, చేయడానికి ప్రభుత్వము తలపెడుతుంది.

Sri D. Seetharamayya :—రాయలసీమలో ఆనర్సు కోర్సును పెట్టదలచుకున్నామని మంత్రిగారు శెలవిచ్చారు. ఆ యోచన ఎప్పట్లో పూర్తి అవుతుందండి ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :-ఆనర్సు కోర్సు పెట్టాలని ప్రభుత్వం తలపెట్టింది. ఆ యోచనను సాధ్యమైనంత త్వరలో

[26th February 1954

పూర్తిఅవుతుంది. రాయలసీమ కళాశాలలో ఎక్కడ మంచి అవకాశాలు వున్నవో చూచి, అక్కడ పెట్టడానికి ప్రయత్నిస్తుంది.

Sri P. Pundarikakshacharyulu:-ఈ proposals ప్రభుత్వంవద్ద ఎంతకాలమునుంచి వున్నవో చెబుతారా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—ఆంధ్రరాష్ట్రం వచ్చి ఎంతకాలమయిందో వారికి తెలుసుకదా !

Sri Pillalamarri Venkateswarlu :—ఈ ఆనర్సుకోర్సు వచ్చే యకాడమిక్ సంవత్సరానికైనా తప్పనిసరిగా పెడుతామని ప్రభుత్వము వాగ్దానము చేయగలదా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—వాగ్దానాలు సూన్యము అయ్యేపరిస్థితులలో నేను ఎలా చెబుతానండి. వీలు అయినంత త్వరలో పెడుతామని నేను యిదివరకే చెప్పాను.

Sri C. V. K. Rao :—ఆంధ్రయూనివర్సిటీవారు రాయలసీమ కళాశాలల అభివృద్ధికి ప్రభుత్వము అమలుజరపదలచిన కార్యక్రమాలేమి suggest చేశారో మంత్రిగారు సెలవిస్తారా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :—నాకేమి కన్పించడములేదు. ఇదివరకు ఏమిచేశారో నాకు తెలియదు దానికి ప్రత్యేకంగా నోటీసుయిస్తే, వివరాలు చెప్పగలను.

Sri Pillalamarri Venkateswarlu :—అధ్యక్షా, వచ్చే యకడమిక్ సంవత్సరానికి ఆనర్సుకోర్సు ప్రారంభించగలమని ప్రభుత్వం వాగ్దానము చేయగలదా? అని అడిగాను. దానికి చేయగలిగితే చేస్తాము, లేకపోతే లేదు అని సమాధానము చెబితే, బాగుంటుంది. వారు చెప్పింది సరియైన సమాధానంకాదు నాకు స్పష్టమైన సమాధానం ఇవ్వ మంటున్నాను.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:— అధ్యక్షు మహాశయా, నేను చెప్పగలిగిన సమాధానమును యిదివరకే చెప్పాను. నేను స్పష్టంగా చెప్పినప్పటికిని, తిరిగి ప్రశ్నించడములో అవన్నీ రిక్త వచనాలు అయినవి.

Sri Pillalamarri Venkateswarlu;— అనంతపురం కాలేజీలో

26th February 1954]

ఆనర్సుకోర్సు ప్రారంభించే విషయమై ప్రభుత్వం ఆలోచించేది యిప్పటికి లేదా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—నేను చెప్పిన జవాబునే తిరిగి చెప్పవలసివచ్చినందులకు విచారిస్తున్నాను. రాయలసీమ ప్రదేశములో ఏదో ఒకచోట తప్పకుండా ఆనర్సుకోర్సు పెట్టటానికి ప్రభుత్వానికి ఆలోచన వున్నది. కాని యీ విషయంలో University వారు పరీక్షచేసి ఒక నిర్ణయానికి వస్తేనేగాని ప్రభుత్వం ఏమీ చేయడానికి వీలుకాదు. ఎక్కడ పెట్టేది ప్రభుత్వం దీర్ఘంగా యోచన చేస్తున్నది. దాని అర్థం అందులోనే వుంది.

Sri T. N. Venkatasubba Reddi :—రాయలసీమ కళాశాలలు మద్రాసు విశ్వవిద్యాలయములో affiliate అయివున్నందువల్ల మద్రాసులో వున్న ఆనర్సుకోర్సుయొక్క maximum benefit రాయలసీమ విద్యార్థులకు లేకుండా పోతున్నది. చాలాకాలంనుంచి రాయలసీమవారు కాలేజీలలో ఆనర్సుకోర్సు ప్రారంభించాలని అడుగుతూ వున్నారు. కాబట్టి యిప్పుడు రాయలసీమ కళాశాలలను ఆంధ్రయూనివర్సిటీలో చేర్చి రాబోవు యకడమిక్ సంవత్సరమే ఆనర్సుకోర్సు మొదలు పెట్టుతారా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :—ఇది చాలా చిక్కు ప్రశ్న. రాయలసీమకు ప్రత్యేక విశ్వవిద్యాలయము నెలకొల్పే సమస్యను మొదట నిర్ణయించి, అంతకు ముందుగా రాయలసీమ కళాశాలలలో ఆనర్సుకోర్సు నెలకొల్పేవిషయం నిర్ణయించటానికి వీలులేదు. రాయలసీమ విద్యార్థులకు ప్రత్యేకంగా university పెట్టి maximum benefit యివ్వాలనే విషయం ప్రభుత్వమువారి ఆలోచనలో వుందని వెంకటసుబ్బారెడ్డిగారికి తెలుసు రాయలసీమకు ప్రత్యేక విశ్వవిద్యాలయము నెలకొల్పితే రాయలసీమ కళాశాలలన్నీ ఆ యూనివర్సిటీకే అనుబంధింపబడగలవు. కనుక రాయలసీమ కళాశాలలలో ఆనర్సుకోర్సు ప్రారంభించవలసిన అవసరం ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఉండదు.

ఏది ఎలా వున్నప్పటికిని, యూనివర్సిటీవారు చేయవలసిన పని చాలావున్నది. అందువల్ల యీ విషయం పరిశీలనలోవున్నది. అంతపరిశీలన వారుచేసిన తరువాత రాయలసీమ విద్యార్థులకు ఎంతమంచి చేయాలో, అదంతా చేయటానికి ప్రభుత్వం తోడ్పడుతుంది.

[26th February 1954

*Papireddipalem Tank-bed; Nellore Dt.*

* 180 Q.—Sri K. Krishna Rao :—Will the Hon. the Minister for Land Revenue be pleased to state :-

(a) Whether the tank bed of Papireddipalem in Nellore taluk was abandoned and lands in the tank bed assigned to a number of persons for cultivation in the period between 1942-1951 by the Collector of Nellore and the Government;

(b) Whether it is a fact that tank bed lands of Papireddipalem, Nellore taluk were under the cultivation of a number of agricultural labourers for over five years under the Grow More Food Scheme;

(c) Whether it is a fact that the agricultural labourers who were cultivating the tank bed in clause (b) for five years or more, were, instructed this year by the Revenue authorities of Nellore District not to cultivate them in this fasli, and if so why; and

(d) The reasons for instructing those labourers not to cultivate them in this fasli ?

The Hon. Sri K. Koti Reddi:—Clause (a) As the tank was first ordered to be abandoned and the entire extent of the tank bed was thrown open for assignment, formal orders of assignment were issued to certain political sufferers in 1950, but neither possession nor pattas had been given to them. Later, since the ryots of the village objected to the abandonment of the tank, the Government after consulting the Public Works Department authorities issued revised orders postponing the assignments. The whole question is under reconsideration of the Government.

Clauses (b), (c) and (d) : There was unauthorised cultivation in the tank bed for some years past. As it is now considered to be detrimental to the ayacut under the tank, the cultivation was treated as objectionable and no permission has been granted under the Grow More Food Scheme. In August 1953 when the cultivation of the tank bed was attempted on a large scale, the Sub Collector, Gudur apprehended breach of peace and issued orders under section 144 prohibiting cultivation of the tank bed. It has since been reported that the encroachers were convinced about the objectionable nature of the encroachments and left out the deep bed of the tank from occupation.

Sri T. N. Venkatasubba Reddi : Sir, from the answer of the Hon. Minister it is noticed that the previous authori-

26th February 1954]

ties sanctioned the cultivation of these abandoned tanks, but under representation from the people, the subsequent authority found that these tanks could be repaired and the ayacut could be again brought under cultivation. Sir, cases like this have happened, where tank-beds of abandoned tanks and breached tanks have been assigned and allowed to be cultivated and then resumed. So, in view of this will the Government examine this matter and see that no breached or abandoned tank-beds are assigned. Will the Government go into this matter at Secretariat level and issue once for all orders on this matter ?

The Hon. Sri K. Koti Reddi :—నిన్నటిదినం అంతా అదే చెబుతూవున్నాను. ఇదివరకు నాకు వచ్చిన information లో tank beds ను గవర్నమెంటు అధికారము లేనిదే యివ్వకూడదని వుత్తరవు చేశాను. ఇంతకు పూర్వము collectors కు అధికారమువుంది. అది అంతా గవర్నమెంటు అధికారంలో పెట్టుకొని వుంచాలనే ఆర్డర్సు యిచ్చాను.

Sri B. Sankarayya :—కృష్ణా గోదావరి డెల్టాలో మాదిరిగానే పెన్నా డెల్టాక్రింద కొన్ని చెరువులు అవసరంలేదని abandon చేశారు. ఆవిషయములో abandon ఆయ్యే చెరువులు తేలేవరకూ వీటిక్రింద వేసే penalties ఆపుజేస్తారా ?

The Hon. Sri K. Koti Reddi:— నాకంటె శంకరయ్యగారికి నెల్లూరుసంగతి బాగా తెలుసు. గోదావరి, కృష్ణా డెల్టాకున్నూ, పెన్నా డెల్టాకును చాలా difference వుంది. చెరువులు అన్నిటినీ abandon చేయలేదు. తరువాత వీటిక్రింద subsidiary irrigation schemes కూడా కొన్ని పెట్టారు. Tank beds ఏవిన్నీ యివ్వకూడదని వుత్తరువులు చేశాము. ఈ bed areas ను P. W. D. వారు యిదివరకు survey చేసి, ఏఏ భాగాలకు నీరు పారుదల అవుతుందో పరిశీలించారు. అంతవరకే వుత్తరువులు చేశాము. కాబట్టి యికమీద ఏ tanks న్నూ abandon చేయటానికి వీలుండదు.

Sri B. Sankarayya:—మంత్రిగారు ఏమేమో విషయాలు చెప్పారు. నేను అడిగింది penalties విషయమండి! ఈ చెరువుల beds లోని భూములకు చాలాచోట్ల పట్టాలను యివ్వడంకూడా జరిగింది.

The Hon. Sri K. Koti Reddi :— గవర్నమెంటు penalties వేసే విషయములో ఏకాభిప్రాయముతో వున్నారు. ప్రభుత్వానికి నష్టము వస్తుందనే వుద్దేశములో యీ tanks ఏవిన్నీ గూడా abandon చేయగూడదని వుత్తరువులు యిచ్చారు.

*Village Panchayats*

* 181 Q.—Sri S. Narayanappa :—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state :

(a) whether a panchayat for each village in the State will be constituted in the immediate future; and

(b) the steps so far taken in this direction ?

The Hon. Sri P. Thimma Reddi :—(a) and (b) The question is under consideration.

ప్రతి గ్రామములోనూ కూడా పంచాయితీలను పెట్టటానికి ప్రభుత్వం నిశ్చయించింది. దానికి సంబంధించిన కార్యక్రమం ప్రభుత్వం సాగిస్తుంది.

Sri S. Narayanappa :—ప్రతి గ్రామములోనూ అయిదువందలు అంతకు ఎక్కువ జనాభా వుండిన పంచాయితీలు యేర్పరచుతామని మంత్రిగారు శెలవిచ్చారు. ఇంతవరకు ఏమిచర్య తీసుకున్నారు? ఇంతవరకు జరిగిన కొన్ని పంచాయితీల నిర్మాణము అయిదువందల జనాభాకు ఎక్కువ కలిగిన 4, 5 revenue villages ను కలిపి ఒక పంచాయితీగా ఏర్పాటు చేసినారు. అటువంటి అయిదువందల జనాభాకు ఎక్కువగా వున్న పల్లెలను విడదీసి ప్రత్యేకంగా వాటికి పంచాయితీలు నిర్మాణము చేస్తారా ?

The Hon. Sri P. Thimma Reddi :—సభ్యులు అడిగిన ప్రశ్న చిన్నదికాదు, గొప్పది. ఇదివరకు రివెన్యూగ్రామాలు 2, 3 చేర్చి ఒక పంచాయితీగా నిర్మించడం జరిగింది. దానిమీద వచ్చే ఆదాయం బిల్లు కలెక్టర్ల జీతాలకుగూడా చాలకుండా పోతున్నది. అందువల్ల పంచాయితీలు సక్రమమైన పద్ధతితో నిర్వహించటానికి కొన్ని సలహాలుకూడా వచ్చాయి. త్వరలోనే ఏర్పాటుచేయటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని మనవిచేస్తున్నాను.

Sri K. Venkayya :—నాలుగువేల జనాభాకు పైగా వుండే

గ్రామాలలో పంచాయితీలు నిర్మించమని రెండు సంవత్సరాలనుంచి, మద్రాసురాష్ట్రములో వుండగా ప్రజలనుంచి ఎన్నో పిటీషనులు రాగా, దానిమీాద Cabinet level లో విచారణకు వచ్చి చర్యతీసుకుంటున్నా మని వారు చెప్పడం జరిగింది. ఇప్పుడు ఆ విషయంలో ఆంధ్రప్రభుత్వము ప్రత్యేకశ్రద్ధ తీసుకొని వాటిని వెంటనే నిర్మించటానికి ప్రభుత్వము అంగీకరిస్తారా ?

The Hon. Sri P. Thimma Reddi:—అన్నివిషయాలు ఆలోచిస్తాము.

Sri V. Rama Rao:—రెండువేల జనాభాగల గ్రామాలకు పంచాయితీలను ఏర్పాటుచేయమని ప్రభుత్వానికి representations వచ్చినవా?

The Hon. Sri P. Thimma Reddi:— రెండువేలు, అంతకు పైగా జనాభావున్న గ్రామాలకు అన్నిటికి పంచాయితీలు ఏర్పాటు చేయాలని representations వచ్చినవి.

Sri G. Rama Rao :— జిల్లాబోర్డుల పరిపాలన బాగాలేదని, అందుకు ప్రెసిడెంటులే కారణమని అందుకని జిల్లాబోర్డుల రద్దు కావాలని వాదించారు. ఇప్పుడు పంచాయితీలను ఏర్పాటు చేస్తామంటే ప్రెసిడెంట్లు పరిపాలన సక్రమంగా నడుస్తుందని మీాకు నమ్మకం వున్నదా? ఆలాగున నే అప్పుడు పంచాయితీ బోర్డులనుకూడా రద్దుచేస్తారా?

The Hon. Sri P. Thimma Reddi:—వారు చేయకపోతే తీసివేయడము జరుగుతుంది.

Sri R. Siddanna Gowd:—పంచాయితీ బోర్డులను ఏర్పాటు చేసేటట్లైతే, అదనపు సిబ్బందిని నియమిస్తారా ?

The Hon. Sri P. Thimama Reddi :—సిద్దన్నగౌడుగారి ప్రశ్నలో మొదటి భాగము చాలా ముఖ్యమైంది. దానికి సిబ్బంది కావలసినంత చేర్చుకోవాలి, దానికి ప్రత్యేకంగా technical staff కావలసియున్నది. కాబట్టి ఆ సిబ్బందిని చేర్చకుండానే పనులుజరుగుతున్నవి. దాన్నిగురించి ప్రభుత్వానికివున్న యిబ్బందులు వారికే తెలుసు.

Sri R. Siddanna Gowd :-పంచాయితీ బోర్డులు పూర్తిగా constitute కాలేదు. నాప్రశ్నకు జవాబు [illegible] మంత్రిగారు చెప్పలేదు.

[26th February 1954

The Hon. Sri P. Thimma Reddi :- ఈమధ్య పంచాయితీబోర్డు ఎన్నికలు జరిగినవని సభ్యులకు తెలుసు. వాటిలో సుమారు 20, 30 పంచాయితీలకు సంబంధించినవి, High court లో writs దాఖలు చేయబడ్డవి. పంచాయితి బోర్డులకు సంబంధించినవి. చాలా పరిస్థితులలో ఉద్యోగులపైన కొన్నిలోపాలు వున్నవని తెలిసింది. ఈలాంటి యిబ్బందులు సవరించిన తరువాత వెంటనే ఈ పంచాయితీలు నిర్ణయం చేయటానికి ప్రభుత్వం ప్రారంభం చేస్తాము.

Sri Pragada Kotaiah :-పంచాయితీలకు సరాసరి అధ్యక్షుని ఎన్నుకోవడం, wardswar గా సభ్యులను ఎన్నుకోవడం కొన్ని సందర్భాలలో అధ్యక్షునికి సభ్యులు వ్యతిరేకంగా ఉండడం, ఈవిధంగా పంచాయితీల పరిపాలన కుంటుపడుతున్నది. దాన్ని ప్రభుత్వము పరిశీలిస్తుందా ?

The Hon. Sri P. Thimma Reddi :—ఇది బ్రహ్మాండమైన సమస్యగావున్నది. ప్రభుత్వ వుద్దేశ్యము దాన్ని పరిష్కరించాలనే.

Sri G. Sivasankara Reddi :—ఇకముందు జరగబోయే పంచాయితీ ఎన్నికలు అయినా రహస్యవోటింగు పద్ధతిపైన ప్రభుత్వము జరుపుతారా ?

The Hon. Sri P. Thimma Reddi :—దీన్ని గురించి యిదివరకే చెప్పాను.

Sri K. Veeranna Padal:—ఏజన్సీ ప్రాంతాలలోగూడా పంచాయితీలు ప్రభుత్వము ఏర్పాటుచేస్తారా ?

The Hon. Sri P. Thimma Reddi :—ప్రభుత్వం యోచన చేస్తున్నది.

Sri C. Subbarayudu :—ఇదివరకు పంచాయితీలు ఏర్పాటు చేశారు. అయితే చట్టానికి సంబంధించినంతవరకు అధికారమంతా పంచాయితీలలో చలామణి కావడంలేదు పంచాయితీల లెక్కలు చూడడం విషయంలో చాలామంది పంచాయితీ ప్రెసిడెంట్లు నేర్చుకోవలసిన అవసరం వున్నది. యింజనీరింగు సిబ్బంది, తదితర సిబ్బంది అందుబాటులో లేవు. ఇవన్నీ సమగ్రంగా జరిగేవరకు కొత్త పంచాయి

తీలు ఏర్పాటుచేయకుండా ఏర్పాటు అయిన పంచాయితీలు సొమ్ము దుబారా చేయకుండా ప్రభుత్వం చర్య తీసుకుంటుందా?

The Hon. Sri P. Thimma Reddi:–దీన్ని గురించి ఆలస్యము జరుగుతుందంటే, శ్రీ సుబ్బారాయుడుగారు చెప్పిన కారణమే అలస్యానికి కారణమని మనవి చేస్తున్నాము. కొత్తరోడ్లు, Capital works, buildings వగైరా మీాద డబ్బు ఖర్చుపెట్టవలసియున్నది. కాబట్టి దానికి ప్రత్యేక Engineering staff ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వపు వుద్దేశ్యముఅయియున్నది. పంచాయితీల లెక్కలుచూడటానికిఅవకాశాలు లేకుండా వున్నవి. ఇందుకొరకు పంచాయతీ ప్రెసిడెంట్లకు లెక్కలలో training యివ్వడం అవసరం అంటున్నారు. ప్రభుత్వోద్యోగుల సహకారం యివ్వడమో, లేక యితర ఏర్పాట్లు చేయడమో, ప్రభుత్వం యోచన చేస్తున్నది ఈ కారణాలవల్ల కొద్దిపాటి ఆలస్యము జరుగుచున్నది.

*Remodelling of K. C. Canal*

* 182 Q.—Sri Kolla Venkaiah : Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) whether the estimates for remodelling of Kurnool-Cuddapah Canal with a view to increase the Ayacut under the Canal were submitted to the Government of India;

(b) whether the estimates for Tungabhadra High Level Canal have been submitted to the Government of India;

(c) Whether the plans and estimates for Nandikonda Project have been submitted to the Government of India;

(d) If the answer to (a), (b) and (c) are in the affirmative, whether they have been submitted for the inclusion in the Five Year Plan, and if not, why;

(e) Whether any replies have been received; and

(f) Whether a copy of the estimates and the plans submitted by the State Government, and the replies given by the Government of India will be placed on the table of the House?

The Hon. Sri N. Sanjeeva Reddi:—

(a) and (b) the answer is in the affirmative.

(c) It is presumed that the hon. Member is referring to the Right Side Canal of the Project with which this Government are concerned. If so, the answer is in the affirmative.

(d) The answer is in the affirmative.

(e) Yes, the matter is under correspondence with Planning Commission.

(f) The Government do not propose to place copies of the plans and estimates relating to the scheme as the matter is voluminous and cost and labour involved in the preparation of copies will not be commensurate with public interest likely to be served. As the correspondence with the Government of India has not reached a conclusive stage the Government regret their inability to place copies of replies before the House.

[a] and [b]:—అవును.

[c]:—గౌరవ సభ్యుడు వేసిన ప్రశ్న కుడిప్రక్క కాలువనుగురించి అడిగినారనుకుంటాను. ఈప్రశ్నకూడ కుడిప్రక్క కాలువకు సంబంధించినది. ఈప్రశ్నకుకూడ 'అవును' అని సమాధానము.

[d]:—అవును.

[e]:—Planning Commissionవారితో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుతున్నాము.

[f]:—ఈ Correspondence సంపూర్తి కాలేదు కాబట్టి సభ్యులకు తెలియజేయ వీలులేదని విన్నవించుకొనుచున్నాను.

Sri G. Nagabhushanam :—The Hon. Minister himself was present in the Ragullapad Conference which demanded the immediate execution of the Tungabhadra High Level Canal. Will the Hon. Minister explain why it is not included in the Five Year Plan and not executed ?

The Hon. Sri N. Sanjeeva Reddi : I was there no doubt, but not as a Minister; for I was not a Minister then; the question of the scheme's inclusion or exclusion in the Five Year Plan is not in the hands of the Minister. That is his unfortunate position.

Sri K. Venkayya :—ఇప్పుడు ఈ మూడు సమస్యలకు సంబంధించిన estimates, కనీసము rough estimates అయినా యివ్వడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా? ఉత్తర ప్రత్యుత్తరాలు పూర్తి అయిన తరువాత ఆ విషయాలన్నియు పూర్తిగా వివరిస్తూ ఒక నివేదిక table మీాద పెట్టటానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?

[26th February 1954

The Hon. Sri N. Sanjeeva Reddi :-Rough estimates యివ్వడం, ఆతరువాత వాటిని అంగీకరించడం ఆతరువాత print అయితే గాని వాటిని table మీాద పెట్టటానికి వీలులేదు.

3 వేల క్యూసెక్కులు కావాలంటె 3·5 కోట్లు, 6 వేలు క్యూ సెక్కులు కావాలంటె 8·15 కోట్లు అవుతుంది. ఇప్పుడు 6 వేల క్యూ సెక్కుల సంగతి తీసుకోవడంలేదు. కాబట్టి 3 వేల క్యూ సెక్కులకు rough estimate తయారుచేసి ప్రభుత్వం సిఫార్సుచేసింది. దాన్ని బట్టి 3·5 కోట్లు ఖర్చు అంచనా వేయబడ్డది.

తరువాత High Level Channel కు ప్లానింగు కమీాషనువారు అంగీకరించేది వారు వేసే plans ను బట్టి వుంటాయి. ఇప్పుడు దాదాపు పన్నెండు కోట్లు ఖర్చు అవుతుంది అనుకొన్నాను. 12·56 కోట్లుకు 120 మైళ్ల High Level Channel త్రవ్వతారు. అక్కడినుంచి గండికోట రిజర్వాయరుకు canal త్రవ్వటానికి 25 కోట్లు ఖర్చు ఎక్కువఅవుతుంది. తక్కువ కాదు

నందికొండను గురించి మీాకుయిదివరకే information యిచ్చాను. ఇక ప్రత్యేకంగా యివ్వటానికి వీలు లేదు.

Sri T. Nagi Reddi :-కడప కర్నూలు canal లో 3 వేల cusecs నీరు మాత్రమే వదిలి పెడుతున్నామన్నారు. ఆరువేల cusecs నీటిని ఎందుకు వదలిపెట్టికూడదూ? ఆరువేల cusecs కు ఆకాలువ సరిపోదనా? లేక ప్రభుత్వంయొక్క అభిప్రాయం ఏదైనా వేరే ఉందా ! ఉంటే తెలియజేస్తారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :-అందులోఆరువేలcusecs ప్రవహించడానికి వీలుండదు. అసలు కాలువపొడుగునా flowing pressure ఎక్కువగాఉన్నదని ఇదివరకు చాలామంది ఇంజనీర్లు చెప్పారు. ఇవుడు cusecs సరిగా ప్రవహించడంలేదు. ఇంతేగాని దీని విషయమై ప్రభుత్వానికి ఏమీా వేరుఅభిప్రాయంలేదు అసలు High Level Channel క్రింద సుమారు 3 లక్షల ఎకరాల భూమి సాగుఅవుతుంది. అసలు ఈ 3 వేల cusecs చాలు యిప్పుడు.

Sri C. Subbarayudu :—K. C. Canal remodelling విషయంలో eminent engineers Fisheries, Gordon గారలు

పరిశీలన చేసి ఒక report ను సమర్పించారు. దాంట్లో ఏమని ఉన్నదంటే దానికి 75 మైళ్ల pressure rate ఉన్నదని, దానిని repair చేసినట్లైతే అన్నివిధాలా ఇది చాలా బాగుపడుతుంది. దీనిని పూర్తిగా remodel చేయాలని వారిచ్చిన report లో వున్నది. ఆ report లు పాత records లో ఉన్నాయి. ఆ records ను ప్రభుత్వం పరిశీలించుతారా ? తుంగభద్రా నీరు కృష్ణలో కలియుడంవల్ల ఇచ్చట నున్న కొన్నిప్రాంతాలవారికి నీరు దొరకడం కష్టంగా వుంటున్నది. ఈ తుంగభద్ర నీటిని కృష్ణలో కలియకముందే ఆనీటిని ఇక్కడే కేటాయించితే బాగా ఉంటుందనేదానితో ప్రభుత్వం అంగీకరిస్తుందా ?

Mr Speaker :—How many questions you are putting?

The Hon. Sri N. Sanjeeva Reddi:- అప్పుడేదో, ఎవరో Fishery Gordon ల సంగతి నాకు తెలియదు. కాని, 3 వేల cusecs ఆకాలువ ద్వారా తీసుకరావచ్చు. ప్రస్తుతం 3 వేల cusecs లు పారితే దానివల్ల 3 లక్షల ఎకరములు సాగుక్రిందకు వస్తాయి. తరువాత కృష్టాలో కలిసే ముందు తుంగభద్రలోపారే నీరు ఆయాప్రాంతాలకే ఉపయోగించాలని శ్రీ సుబ్బారాయుడుగారు చెప్పింది న్యాయంగా ఉంది. దానితో ప్రభుత్వంయొక్క అంగీకారాన్ని సూచిస్తున్నాను.

*Inam Lands*

*183 Q.—Sri P. Venkatasubbaiah :— Will the Hon. the Minister for Land Revenue be pleased to state :

[a] the different kinds of Inam lands and different rates of land revenue on them and;

[b] whether the land revenue levied on the ryotwari lands is greater than that levied on the inam lands?

The Hon. Sri K. Koti Reddi :— *Clauses [a] & [b]* A statement [a] is placed on the table of the House.

Sri L. Lakshmana Das:—అధ్యక్షా, ఈ ఈనాంల సమస్యలో అనేక శాసనములు వున్నా అవి అనేక అవకతవకలుగా ఉన్నాయి. అందువల్ల ఈనాందారులు, ఈనాం రైతులుకూడా అనేక తగాదాలు పడి కోర్టులకు పోయి ఆర్థికంగా చాలా బాధలు పడుతున్నారు. ఈ భూముల విషయమై ఇలాంటి తగాదాలు రాకుండా ఒక క్రొత్తశాసనం తీసుకరావడానికి ప్రభుత్వంవారు ప్రయత్నిస్తారా ?

(a) Vide Appendix II at page 449 infra.

26th February 1954]

The Hon. Sri K. Koti Reddi:—ఈ ప్రశ్నకు ఈనాంభూముల సమస్యకు సంబంధం లేదండీ. ఎన్నిరకముల ఈనాములు, వాటి రేట్లు ఎంతెంత అనిమాత్రమే ప్రశ్న. దానికి జవాబు చెప్పాను. అయినా ఈ ఈనాం భూముల సమస్య ఆలోచిస్తాను.

*Harijan Welfare Department in Srikakulam Dt.*

* 184 Q. Sri P. Gunnayya :—Will the Hon'ble the Minister for Planning and Public Health be pleased to state:

(a) the strength of the staff appointed by the Government for Harijan Welfare work in Srikakulam District:

(b) whether the Government propose to increase the staff:

[c] The work done by the Harijan Welfare Department in the district.

[d] Whether the Government propose to take any further steps for their welfare?

The Hon. Sri D. Sanjivayya :—[a] *Collectors' office.*

One District Welfare Officer of the grade of the Tahsildar.

One Upper Division Clerk.

One Special Revenue Inspector.

One Special Overseer.

Two Peons.

*Government Hostel, Srikakulam.*

One Warden.

One Peon.

One Sweeper.

One Dhoby.

Two cooks.

[b] The Collector has asked for employment of additional staff and the matter is under consideration.

[c] *Provision of house sites for Harijans* :— The Collector has under consideration proposals to acquire house sites in 31 villages and in two cases awards have been passed. The remaining cases are in initial stages.

*Education* :—There are five subsidised hostels and one Government hostel in the district. The inspection of the hostels is done by the District Welfare Officer.

There are no Harijan Welfare Schools in the district.

A sum of Rs. 1800/- has been allotted to the district for grant of non-residential scholarships for this year.

[26th February 1954

*Wells. Sanitary amenities etc* :—An amount of Rs. 44,830/- has been allotted in the current year for providing sanitary amenities and wells for Harijans.

[d] Proposals for opening of a Harijan Welfare School at Luttapeta Village and two subsidised hostels in Cheepurupalli and Parvathipuram taluks are under consideration of the Director of Harijan Welfare.

Sri S. Vemayya :—అయ్యా ! Welfare schools లేవని సెల విచ్చారు. Welfare schools లేని చోట పెట్టటానికి ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారా ?

The Hon. Sri D. Sanjivayya :—దీనికి సమాధానం అసలు ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలోనే ఉంది.

Sri Pragada Kotaiah :—అయ్యా ! హరిజనులకు house sites యివ్వడం విషయంలో, వారు స్థలములకొరకై దరఖాస్తులు పెట్టుకుంటే సాధారణంగా వాటికి 3 సంవత్సరముల దాకా acknowledgment రావడంలేదు. అలాంటప్పుడు వారికి యిళ్ళస్థలాలు ఎప్పటికి యివ్వబడ తాయో తెలియదు. అందువల్ల ప్రభుత్వం, వారికి ఇండ్లస్థలాలను శ్రీఘ్రంగా యివ్వడానికి ఏర్పాట్లు చేస్తారా ?

The Hon. Sri D. Sanjivayya :— Acknowledgments రాక పోయినా పనిమాత్రం జరుగుతోంది అనిమాత్రం చెప్తున్నాను. అయినా ఆఆలస్యం ఎందుకు జరుగుతున్నదంటే Land Acquisition Act ననుస రించి ఆ భూములను రైతుల వద్దనుంచి స్వాధీనం చేసుకోడానికి కొంత ఆలస్యమవుతున్నది. అందువల్లనే ఆ Act ను amend చేయాలను కున్నాను కాని చేయలేదు. Act ను amend చేసి త్వరలో భూములను వారికిచ్చేలాగు ప్రయత్నం చేస్తాను.

Sri C. V. K. Rao:—Acknowledgments వచ్చినా కూడా పని జరగడం లేదని ఆయన చెప్తున్నారు.

The Hon. Sri D. Sanjivayya :— పని శీఘ్రంగా జరగడానికి ప్రయత్నం చేస్తాను. Acknowledgments రావడం రాకపోవడం criterionగా పెట్టుకోవద్దు.

26th February 1954]

Sri S. Narayanappa:—హరిజనుల యిళ్ళకోసం స్థలాలను ప్రభుత్వమువారు అక్కడక్కడ యిప్పించుచున్నారు. స్థలము సిద్ధముగా వున్నటువంటి పల్లెలలో యిళ్ళు కట్టుకోటానికి బిల్డింగు కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పరచుటకు ప్రభుత్వంవారు ప్రయత్నించి వారికి సహాయ పడతారా అని మంత్రిగారిని ప్రశ్నించుచున్నాను ?

The Hon. Sri D. Sanjivayya :— ఈ హరిజనుల సమస్య శ్రీకాకుళంజిల్లాలో మొదలుపెట్టి అనంతపురం జిల్లావరకు వచ్చింది. హరిజనులకు ఇండ్లస్థలముల నిచ్చినతరువాత వారికి యిళ్లుకట్టుటకు co-operative Society ఎందుకు నిర్మించకూడదు అని ప్రశ్నిస్తున్నారు. ఇళ్లస్థలాల Co-operative Societiesను ఏర్పాటు చేయటానికి నాకేమీ అభ్యంతరంలేదు. స్థలముల మంజూరు విషయంలో ప్రస్తుతం ఉన్న షరతులను సొసైటీ సభ్యులు అందరూ అంగీకరిస్తే అచ్చట కోఆపరేటివ్ సొసైటీలు పెట్టడానికి ఎంతమాత్రం అభ్యంతరంలేదు. ఆ షరతు ప్రకారం స్థలం హరిజనులకు మంజూరైన తరువాత అందులో 3 సంవత్సరములవరకు ఇళ్లు కట్టలేకపోతే ఆస్థలములను తిరిగి ప్రభుత్వం వాపస్ తీసుకుంటుంది. అందుచేత ఈ co-operative society వారు 3 సంవత్సరములలోపల కనుక ఇళ్ళు కట్టలేకపోయినట్లయితే ప్రభుత్వం ఆ స్థలములను వాపసు తీసుకుంటుంది. ఈ condition కు society సభ్యులంతా అంగీకరిస్తే ఈ సొసైటీలనుఏర్పాటు చేయడానికి వీలుంటుంది.

Sri R. Siddanna Gowd :—గౌరవనీయులగు మంత్రిగారు హరిజనులకు ఇండ్లస్థలములను మంజూరు చేసే విషయంలో 30 దరఖాస్తులు ఇంకా pending లో ఉన్నాయని సెలవిచ్చియున్నారు. ఈ 30 దరఖాస్తులలో ఏవేవి, ఎన్నెన్ని ఏండ్లు, ఏ ఏ కారణములవల్ల pending లో ఉన్నాయో తెలియజేస్తారా ?

The Hon. Sri D. Sanjivayya :—Details లేవు, తెప్పించి తెలియజేస్తాను.

Sri G. Joseph :—హరిజనులకు ఇండ్లు స్థలములను కేటాయించేటప్పుడు Welfare Department Officers రెవిన్యూ ఉద్యోగులు ఆనగా కరణములమీద స్కెచ్చిలకు ఆధారపడవలసి రావటంతో ఆలస్యమవుతుంది. Health Department వారు, Revenue Department

వాళ్ళు వచ్చి ఆస్థలములను test చేస్తారు. వారు ఆస్థలములను test చేయనక్కరలేదు. Welfare Department వారు ఆస్థలము ఆరోగ్య రీత్యా మంచిదైనది, కానిది చూచి యివ్వవచ్చు. ఈరకంగా Welfare Department వారు యితర డిపార్టుమెంటులపై ఆధారపడవలసి యుండుటవల్ల ఆలస్యమవుతుంది.

The Hon. Sri D. Sanjivayya:—స్థలములు కొన్ని వాసయోగ్యమైనవిగా ఉంటాయి, కొన్ని వాసయోగ్యమైనవిగా ఉండవు. అందుచేత ఆరోగ్యం విషయంలో ఆరోగ్యశాఖవారు తప్పక వాటిని పరిశీలించాలి. స్థలముల పంపకం విషయంలోను, స్థలముల కేటాయించే సందర్భంలోను సర్వేలెక్కలు చాలా అవసరం. అవి Revenue Department వారి దగ్గర ఉంటాయి. అవి చూచుటకు వారికి అనుభవం ఉంటుంది కాబట్టి అటువంటి లెక్కలకుగాను వారు పరిశీలించాలి. అంతేకాని Welfare Department వారికి ఈ విషయములతో సంబంధంలేదు వారి పని హారిజనులకు స్థలములను యివ్వడం మాత్రమే.

Sri M. Venkatasubba Reddi :—ఈ హారిజనుల ఇండ్లస్థలాలు ఊరి వెలుపలగాకుండా, ఊరిమధ్యలో వుండటానికి, ప్రభుత్వం ఏమైనా ఏర్పాటు చేస్తుందా ?

The Hon. Sri D. Sanjivayya :— ఊరు మధ్యలో ఇండ్ల స్థలాలు చూపితే తప్పకుండా ఏర్పాటు చేస్తాము.

Sri C. Subbarayudu :— రైతులు కళ్లాలు వేసుకునే ప్రదేశములలో హారిజనులు ఇండ్లు కట్టుకొనుటకు ప్రయత్నిస్తున్నారు. ఇందును గురించి హారిజనులు దరఖాస్తులుగూడ పెట్టుకున్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా, వీరికి యిబ్బందిలేకుండా ప్రభుత్వం ఏమైనా ఏర్పాటు చేస్తుందా ?

The Hon. Sri D. Sanjivayya :—తప్పకుండా ఆలోచిస్తుంది.

Sri Pragada Kotaiah :— అధ్యక్షా, ఈ ఇండ్ల స్థలాలను గురించి వచ్చిన దరఖాస్తులను 6, లేక, 9 మాసాలలో final disposal చేయుటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

The Hon. Sri D. Sanjivayya :—ఇంత time లో పూర్తి చేయగలమని చెప్పలేముగాని, ఎంతత్వరలో పూర్తిచేయటానికి అవకాశముందో, అంతత్వరలో చేస్తాము.

26th February 1954]

Sri G. Bapanayya:—శ్రీకాకుళములో labour Schools లేవన్నారు. అక్కడ హరిజనుల విద్యాభివృద్ధికి అవకాశములేమి ?

The Hon. Sri D. Sanjivayya:—ఎక్కడ స్కూళ్ళు పెట్టాలనే ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. హరిజనులు విద్య కావాలని ఎక్కడ దరఖాస్తులు పెట్టుతారో అక్కడ labour schools పెట్టడానికి ప్రయత్నంచేస్తాము.

Sri S. Kasi Reddi:—అధ్యక్షా, కొన్ని ప్రాంతాలలో హరిజన్ హాస్టల్సు, labour schools లేవు? అక్కడ అవుసరంలేదా? అవుసరం వుంటే, ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నది?

The Hon. Sri D. Sanjivayya:— ప్రభుత్వ నిర్లక్ష్యంకాదు. అక్కడ అవుసరంలేదు గనుక పెట్టలేదు. ఇతరకారణాలు ఏమీలేవు.

*Koilkuntla Harijans*

*185 Q.—Sri M. Venkata Subba Reddi:—Will the Hon. the Minister for Land Revenue be pleased to state:

[a] whether the Government had received an application from Harijans of Koilkuntla requesting for the assignment of S. No. 455 for house sites;

[b] if so when; and

[c] how long the Government will take for the assignment of the house sites for Harijans?

The Hon. Sri K. Koti Reddi:—*Clauses [a]&[b]*:—Yes, Sir. Applications were received in batches on 7-7-1949, 7-9-1949, 4-2-1950, 23-3-1950, 24-3-1950 and 27-3-1950.

*Clause [c]*:—The matter is under correspondence between the Collector of Kurnool and the District Board, Kurnool. The assignment will be made as early as possible.

*Electricity in Hindupur Taluk for agricultural purposes.*

*187 Q.—Sri T. Lakshminarayana Reddi:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:-

[a] the number of ryots who are using electricity in Hindupur taluk for agricultural purposes; and

[b] why it is not extended to the whole taluk?

The Hon. Sri N. Sanjeeva Reddi:—[a] 39

[b] Electricity could not be extended as the prospective consumers had not come forward with voluntary loan contributions as required by the existing rules for supply of power.

## II. MOTIONS.

### (1) PRIVILEGE MOTION RE: USE OF ASSEMBLY CHAMBER

Mr. Speaker :—I will give my ruling on the privilege motion given notice of by Sri Vavilala Gopalakrishnaiah.

The Hon. Member who gave notice of the motion was not able to cite any authority showing that the holding of the conference in question in the Legislative Assembly Hall constitutes a breach of privilege. On the other hand, there are precedents where the hall of the Madras Legislative Council as it was then called was used for holding some conferences. The motion is therefore ruled out of order.

Hereafter I will consider the nature of the purpose for which the hall will be required and exercise my discretion for giving the hall or otherwise.

### (2) PRIVILEGE MOTION RE: CERTAIN STATEMENTS MADE BY THE CHIEF MINISTER RELATING TO PROHIBITION

Mr. Speaker :—With regard to the privilege motion given notice of by Sri Bapayya Chowdari, the statements complained of do cause embarrasment to the Committee and the prospective witnesses the Committee might examine and would better have been avoided. But inasmuch as the Committee was not one appointed by the Assembly but was appointed by the Government, the House cannot complain of any breach of privilege. The motion is therefore ruled out of order.

## III GOVERNMENT BUSINESS.

## RESOLUTION, re.:

### *Establishment of High Court for the State of Andhra*

The Hon. Sri T. Prakasam:—Sir, I move :

*Whereas* Section 28, sub-section [2], of the Andhra State Act, 1953 (Central Act XXX of 1953) empowers the President to appoint a date earlier than the 1st January 1956 for the establishment of a separate High Court for the State of Andhra if a resolution recommending such earlier establishment is submitted to him after having been adopted by the Legislative Assembly of the State;

*And Whereas* under the proviso to sub-section (4) of Section 28 aforesaid, if a resolution recommending any place for the principal seat for the High Court of Andhra is adopted by the Legislative Assembly of the State, such place shall be appointed by the Governor of Andhra as the principal seat;

*Now, Therefore*, this Assembly recommends—

(a) that a separate High Court for the State of Andhra shall be established as from the 26th day of June, 1954; and

(b) that the principal seat of the High Court of Andhra shall be at Visakhapatnam in the Visakhapatnam District.

Mr. Speaker :—The motion is :

WHEREAS Section 28, sub-section (2) of the Andhra State Act, 1953 (Central Act XXX of 1953) empowers the President to appoint a date earlier than the 1st January, 1956 for the establishment of a separate High Court for the State of Andhra if a resolution recommending such earlier establishment is submitted to him after having been adopted by the Legislative Assembly of the State;

AND WHEREAS under the provisio to sub-section (4) of section 28 aforesaid, if a resolution recommending any place for the principal seat for the High Court of Andhra is adopted by the Legislative Assembly of the State, such place shall be appointed by the Governor of Andhra as the principal seat;

NOW, THEREFORE, this Assembly recommends—

(a) that a separate High Court for the State of Andhra shall be established as from the 26th day of June 1954; and

(b) that the principal seat of the High Court of Andhra shall be at Visakhapatnam in the Visakhapatnam District.

There are several amendments given to this resolution. They may be moved one after another.

[26th February 1954

The Hon. Sri T. Prakasam :—I have to move an amendment to my own resolution. I move :

In part (a) of the resolution, for the date and words "26th day of June, 1954" substitute the date and words, "5th day of July, 1954".

Sri Vavilala Gopalakrishnaiah :—I move :

In part (b) of the resolution, after the words "the High Court of Andhra shall", insert the word 'temporarily'

The amendment was duly seconded

Sri Vavilala Gopalakrishnaiah :—I move:

In part (b) of the resolution, for the words "Visakhapatnam in the Visakhapatnam district", substitute the words "Guntur-Vijayawada in Guntur and Krishna Districts".

The amendment was duly seconded.

Sri Vavilala Gopalakrishnaiah :—I move :

In part (b) of the resolution, for the words "Visakhapatnam in the Visakhapatnam district", substitute the words "Guntur in Guntur district".

The amendment was duly seconded.

Sri Vavilala Gopalakrishnaiah:—I move:

"In Part (b) of the resolution for the words "Visakhapatnam in the Visakhapatnam District" substitute the words "Kurnool in the Kurnool District"

The amendment was duly seconded.

Mr. Speaker:—తరువాతి amendment move చేయండి.

(Sri N. V. L. Narasimha Rao stood to move his amendment)

Mr. Speaker:—మీ amendment, వావిలాల గోపాలకృష్ణయ్య గారిది కలిసే ఉందికదా?

Sri N. V. L. Narasimha Rao:—మేమైతే కలిసి పంపించలేదు. ఈ amendments ఇక్కడికి వచ్చినతరువాత కలుసుకున్నాయేమోగాని.

(నవ్వు)

Mr Speaker:—అయితే move చేయండి.

Sri N. V. L. Narasimha Rao:—I move :

"In Part (b) of the resolution, for the words "Visakhapatnam in the Visakhapatnam District", substitute the words "Guntur in Guntur District".

26th February 1954]

The amendment was duly seconded by Sri Pragada Kotaiah.

నా amendment చాలా చిన్నది. వావిలాల గోపాలకృష్ణయ్యగారు 2, 3 సవరణలను కలిపి పంపించారు. నేను చాలా సూటిగా పంపించాను.

Sri T. Nagi Reddi:—I move:

In part (b) of the resolution, for the words "Visakhapatnam in the Visakhapatnam District", substitute the words "Guntur in Guntur District".

The amendment was duly seconded.

Sri Pillalamarri Venkateswarlu:—I move:

In part (b) of the resolution, for the words " at Visakhapatnam in the Visakhapatnam district", substitute the words "temporarily at Guntur in Guntur district".

The amendment was duly seconded.

Sri K. Ranga Rao :—I move :

1. In part (a) of the resolution, *delete* the words "26th day of June 1954" and *substitute* the words "from the 1st day of May 1954".

2. In part (b) of the resolution *delete* the words "at Visakhapatnam in the Visakhapatnam district" and *substitute* the words "at Guntur in the Guntur District."

3. In part (b) of the resolution *delete* the words Visakhapatnam in the Visakhapatnam District" and *substitute* the words "Guntur in the Guntur District temporarily until the location of the permanent Capital of Andhra State is decided."

The amendments were duly seconded.

Mr. Speaker :—Now both the resolution and the amendments will be under discussion.

The Hon. Sri T. Prakasam :—Sir, the resolution is a self-contained one. It has become necessary to place this resolution before the hon. Members of this House and obtain their sanction before the next step is taken under the Constitution.

Sri T. Nagi Reddi :—తెలుగులో చెప్పండి.

The Hon. Sri T. Prakasam :—నాగిరెడ్డిగారు చెప్పారు కాబట్టి తెలుగులో చెప్పుతాను. ఈ తీర్మానం ఇక్కడ తీసుకురావడానికి కారణం ఏమంటే వేరే హైకోర్టు ఏర్పాటు చేసుకుంటాం అని మనం ఇది వరకు చెప్పిఉన్నాం. దాన్ని ఏర్పాటు చేసేకడంలో Constitution ప్రకారం

[The Hon. Sri T. Prakasam] [26th February 1954

కొన్ని ఏర్పాట్లు ముందుగా చేసుకోవలసి ఉంది. ఇండియా ప్రభుత్వానికి తెలిపి వాళ్ళ ఉత్తరువు ముందుగా తీసుకోవలసి ఉంది. కాబట్టి దాని ప్రకారం ఈ తీర్మానం మీముందు పెట్టాం మీఅనుమతి ఇస్తే ఇండియా ప్రెసిడెంటు గారికి, ప్రధానమంత్రికి పంపించి తరువాత వారి అనుమతి తీసుకోడానికి వీలౌతుంది. అందుచేత ఈ తీర్మానం తీసుకురావలసి వచ్చింది. దాన్ని మీముందు పెట్టాను. అంతకంటె దీనిమీద ఎక్కువగా మీకు చెప్పవలసింది లేదు. తరువాత దీనిమీద మనమంతా చర్చించుకుందాం. ప్రస్తుతం ఈ హైకోర్టును ఎక్కడో ఒక చోట ఫలానా ప్రదేశంలో పెడదాం అని నిర్ధారణ చేయవలసి ఉంది. అది నిర్ణయం అయిన తరువాత వారిదగ్గరకు పంపివారి ఉత్తరువులపై తరువాత కార్యక్రమం చేసుకోడానికి అవకాశంఉంది. అందుచేత ఈతీర్మానం నేను ప్రవేశ పెడుతాను. దీనిమీద ఒక సవరణ కూడా పెట్టాను. 26 వ జూన్ అని మొదట వ్రాశాను. ఇప్పుడు మనంస్థలం, తారీఖు, తెలుసుకోవలసి ఉంది. జూలై 5 వ తారీఖు వరకు మార్చవలసిందని నేను కోరుతున్నాను. కనుక తీర్మానంలోని ఈతారీఖు, స్థలం ఉండేట్లు నిర్ణయించాలని కోరాను. ఇంతకంటె ఎక్కువగా చెప్పవలసిందిలేదు. చర్చ ప్రారంభించవచ్చు.

[At this stage Sri G. Nagabhushanam occupied the Chair.]

Sri P. V. R. Gajapathi Raju :—Mr. Speaker, Sir, somehow or other, I felt Mr. Prakasam would give adequate reasons for the Government selecting Visakhapatnam as the seat of the High Court. He has failed to do so and I hope the Government will utilise its final reply for giving the reasons. So far as the Opposition is concerned and on behalf of my own party, we feel that in deciding a question of this nature Government should have some principle or other. Without a principle there is no point in making a decision of this nature. When the Andhra State was formed, the general opinion of the public was that great benefit would accrue to the State with indigenous administration and that apart from this fact, the location of a capital and other incidental departments would be utilised for the development of an urban centre in the State. This was the basic idea and as far back as 1936 in anticipation of the formation of the State as the Sri Bagh pact was entered into and accepted by the Congress and a formula was arrived at whereby the capital

would be in one centre, the High Court would be in another centre and the University would be in a third centre. The idea then was that these three institutions would help three centres to develop, and in Andhra we could have three cities developed simultaneously. Today we have the Capital at Kurnool, the University at Visakhapatnam and therefore in pursuance of Sri Bagh pact another city should be chosen for the High Court. My party does not accept to commit itself to the Sri Bagh pact as such, but I am reminding the Congressmen that their own pact is being violated when they propose to establish the High Court at a place where the University is already situated. Apart from this we feel that for the best administration of the State, the Capital and the High Court should be situated in the same place. Sri Vavilala Gopalakrishnaiah has sent in two amendments, one proposing that the High Court should be situated at Guntur and the other, that it should be situated at Kurnool proper itself. If the administration is to succeed, then both the High Court and the Capital should be situated in the same place. Unfortunately, you may say that Kurnool cannot house the High Court to-day. That is a valid reason. However there exists only one such State in India, that is the Uttar Pradesh, where the High Court and the Capital are situated in two different places, Lucknow and Allahabad.

The Hon. Sri N. Sanjeeva Reddi: What about the Travancore Cochin State?

Sri P. V. R. Gajapathi Raju :-It is a new State, and...

The Hon. Sri N. Sanjeeva Reddi :—Ours also is a new State.

Sri P. V. R. Gajapathi Raju:—However that was an amalgamation of two States and therefore there was the necessity for two centres. I started by saying that according to the Sri Bagh pact there should be three different centres. But if you admit that you are violating it, that is a different thing. If you want the High Court and the Capital in the same area, we have no objection. But that is not the position. If you are to hold that convenience should be the guiding principle, today as far as I can see, if any question of filing a writ against Government orders or any emergent move has to be made on behalf of the people to protect their own rights, a man from Chittoor will take three days to reach Visakhapatnam. The convenience,

as far as I can see, does not exist for the Rayalaseema people to go to Visakhapatnam. Apart from this, if the Andhras are interested in Hyderabad as the permanent Capital, we could remain in Madras for the next 1½ years. This unnecessary haste in making the decision also upsets our plans. The Praja Socialist Party had thought in terms of moving the permanent Capital to Guntur-Vijayawada. We had suggested the date as the 1st April 1955. Mr. Prakasam, on behalf of the Government, accepted the date at one particular point in the Capital debate but later withdrew from the whole position. Whatever it may be, at the moment that the debate was going on, regional feelings were incensed. In the same manner today if you go to Visakhapatnam and at some future date you propose to change if Visalandhra is not formed, then regional feelings again will be incensed, because there is no doubt in my mind that if you want to have a Capital for Andhra, if you want to build a permanent centre, if you want to have a centre where the administrative convenience should be the criterion, then it must be central and must be easily accessible to all people in the State. Kurnool is admittedly only a temporary Capital and if Visalandhra is not formed, some decision has to be taken on this issue. If the logic of the Government is that you are going to move at some future date also the Capital to Visakhapatnam, then I can understand the position. In the resolution on the Capital issue, Government thought that it would move the Capital to Visakhapatnam. But they have gone back on that. Therefore, the Government does not propose to take the Capital to Visakhapatnam and therefore I do not see the necessity to take the High Court to Visakhapatnam. As a political compromise in this issue, the High Court should be taken to a centre where there is administrative convenience and also to a place where there are no political considerations or interests behind it. So far as the High Court is concerned, I know that I am putting myself in rather a delicate position. My lawyer friends in Visakhapatnam and elsewhere may accuse me of robbing Visakhapatnam of the chance of having the High Court. As far as litigation itself is concerned, I may say that the central districts are far more litigant than the Visakhapatnam district. More clients come from Guntur, Krishna and Rayalaseema than from Visakhapatnam. From the central area like Guntur nearly 230 or 240 cases come every year, while only about

170 cases come from Visakhapatnam area. Therefore, from the clients' point of view, a central place for the High Court would be very helpful. Apart from this, some of my Rayalaseema friends are saying that to facilitate the administration of the State a Division Bench be instituted in the Rayalaseema area. My friend, Sri Vema Reddi-he is also a lawyer-suggested that to me in a conversation, in case the High Court is situated in Visakhapatnam. But if the High Court is situated in Guntur, no Division Bench is necessary to be instituted in the Rayalaseema area, because Guntur is within about ten hours journey by rail from any place in Andhra. Apart from this, so far as the High Court personnel itself is concerned, there will be no question of deciding who would constitute the Bench in Rayalaseema. Further if the Division Bench is to exist in Kurnool proper, no other centre in Rayalaseema would be used for the purpose. If you are going to have a Division Bench in Kurnool and the main High Court in Visakhapatnam, it will be a duplication of the administration and it will be most convenient to the litigant public if we have the High Court proper at Guntur itself. I support the amendment moved by Sri Vavilala Gopalakrishnaiah.

Sri. T. Potharaju :—అధ్యక్షా, ప్రభుత్వం హైకోర్టు మీద తీసుకువచ్చిన తీర్మానం చాలా విచారకరమైనదిగా వుందని చెప్పాలి. అందువల్ల హైకోర్టు గుంటూరులో వుండాలి అని వచ్చిన సవరణను బల పరచడానికి నేనువచ్చాను ఈవిషయంమీద ఇటు ప్రతిపక్షమేకాకుండా అటు ప్రభుత్వ పక్షంలోవుండే సభ్యులుకూడా కొంచెం ఆలోచించాలి. ఎందువల్లనంటే ముఖ్యపట్టణం సమస్యమీద ఆంధ్ర రాష్ట్రంలో తీవ్రమైన అనైక్యత, ఒక ప్రాంతంమీద ఇంకొక ప్రాంతానికి భేదాభిప్రాయాలు తీవ్రరూపంలోకి తీసుకు రాబడ్డాయి మళ్లీ ఈ హైకోర్టు విశాఖపట్టణంలో పెట్టాలనే నిర్ణయంచేస్తే ఈ అనైక్యతను ఇంకా తీవ్రపరచిన వాళ్లం అవుతాము. 1937వ సం॥లో శ్రీబాగ్ ఒడంబడిక యేర్పడ్డానికి ఎటువంటి తీవ్రపరిస్థితులు యేర్పడ్డాయో అటువంటి పరిస్థితులే తిరిగి రావడానికి అవకాశం వున్నది ఆంధ్రజాతిని ఐక్యపరిచేట్లుగానే మనం చేసే పనులు వుండాలిగాని వేరువిధంగా వుండకూడదు. అయితే ఈ హైకోర్టు తీర్మానం ఈవిధంగా ఎందుకు తీసుకురావలసి వచ్చిందో ఏకారణాలవల్ల వారు విశాఖపట్టణాన్ని ఎన్నుకున్నారో ముఖ్యమంత్రిగారుగాని మరొకరుగాని సభముందుపెట్టలేదు. కేవలము సభ్యులలో చీలికలు అనైక్యత తీసుకువచ్చి

[Sri T. Potharaju] [26th February 1954

ఏదోవిధంగా ప్రభుత్వాన్ని నెట్టుకుపోదామని చేస్తూనున్నట్లుకనబడుతోంది. వాస్తవిక పరిస్థితుల్ని చూస్తే ప్రభుత్వపక్షం అనగా నాయకులు, ఇతర సభ్యులు కూడా ముఖ్యపట్టణంమీద చర్చ జరిపినప్పుడు శ్రీబాగ్ ఒడంబడికను మన్నించడంకోసము పెద్దలు చేసుకున్న ఒడంబడికను గౌరవించాలనే మిషమీద పెద్ద రాద్ధాంత సిద్ధాంతం చేశారు ఇపుడా శ్రీబాగు ఒడంబడిక సంగతేమయినట్లు? శ్రీబాగు ఒడంబడిక యొక్క spirit ను అంగీకరిస్తున్నామని కమ్యూనిస్టుపార్టీకూడా చెప్పింది. ముఖ్యపట్టణ సమస్యను, ఆంధ్రజాతి సంస్కృతి ప్రతిబింబించే రూపంలో పరిష్కరించాలనీ, అందరికీ అందుబాటులోవుండి, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా దానిని నిర్ణయించాలనీ, దీనికి రాయలసీమ ప్రజలను వప్పించి దేశమధ్యస్థంగావున్న ప్రదేశంలోకి తీసుకువెళ్ళాలని చెప్పాము. ముఖ్యపట్టణం కర్నూలులోను, విశ్వవిద్యాలయం విశాఖపట్టణంలోనువున్నాయి. కాబట్టి హైకోర్టువిషయంలో రాయలసీమ సర్కారు విభేదాలకు తావు లేకుండా నడుచుకోవాలని మనవిచేస్తున్నాను.

విశాఖపట్టణంలో హైకోర్టు పెట్టాలని నిర్ణయించడానికి ప్రభుత్వమునకువున్న కారణములేమిటి? ఒకటి రెండు వోట్ల మెజారిటీతో నెట్టుకుంటూ వస్తున్న ఈ ప్రభుత్వం విశాఖపట్నంలో హైకోర్టును పెడతాం అని నిర్ణయించడం ద్వారా విశాఖపట్నం జిల్లానుంచి వచ్చిన M. L. A. లను కొందరిని కూడగట్టుకొని మెజారిటి సంపాదించుకోవాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. విశాఖపట్నం జిల్లా M. L. A. లలో చీలికలు కల్పించి తద్వారా ప్రభుత్వాని నడిపించాలనే చూస్తున్నారుతప్ప ఆంధ్రజాతిని ఐక్యపరచి ఆంధ్రదేశమునకంతకు అనుకూలమైన స్థలమునందు రాజధాని, హైకోర్టును పెట్టాలనే ఉద్దేశం ప్రభుత్వానికిలేదని మనవి చేయుచున్నాను. ప్రజలు, పత్రికలు అన్నీ ఘోషిస్తున్నాయి. ముఖ్యపట్టణం నిర్ణయించినప్పుడు వచ్చిన రభసను గందరగోళాన్ని తిరిగి రెచ్చకొట్టవద్దని అది మంచిదికాదని పత్రికలు అన్నీ ఘోషిస్తున్నాయి. ఈచీలికలు రెచ్చకొట్టి శాశ్వతంచేయడం ప్రభుత్వంయొక్క అభిప్రాయమా? మంత్రులందరు అంతగా శ్రీ బాగ్ పాక్టుగురించి మాట్లాడినారే? ఈనాడు శ్రీ బాగ్ పాక్టుఏమైనది? శ్రీబాగ్ పాక్టులోని ప్రధానసూత్రాలగురించిమాట్లాడినారే! ఆ సూత్రాలన్నీ ఏమైనాయి? ఇది చాలా తప్పుడు విధానం. ఆ [illegible]నుంచి వెనుకకు మళ్లాలిఅని మనవిచేయుచున్నాను. శ్రీ బాగ్ [illegible] spirit ను మేము అంగీకరిస్తున్నాము అని మనవి చేయు

చున్నాను. ఆ పాక్టులోని షరతులు జాతి ఐక్యతకు అభివృద్ధికి నష్టం కలుగనిరీతిగా అమలుపరచవలెనని మనవిచేయుచున్నాను. గుంటూరులో హైకోర్టుపెట్టాలనే సవరణ చాలా సబబైనసవరణ. గుంటూరు సవరణను ఆమోదించడంలో ప్రతిపక్షం ఉద్దేశం ఏమిటంటే, ఎప్పుడో ఒకప్పుడు శాశ్వత రాజధాని విషయం తేలవలసివుంటుంది; అప్పుడు శాశ్వత రాజధాని గుంటూరు బెజవాడకు మారినప్పుడు, కర్నూలులో ఇప్పుడు ఏలాగు కొన్ని భవనాలు నిర్మిస్తున్నారు కాబట్టి హైకోర్టు కర్నూలుకు మారడం వీలు అవుతుంది. ముఖ్యపట్టణం గురించి మరొకసారి ఏలాగూ చర్చించవలసివుంటుంది. రాజధానిని కర్నూలునుంచి విజయవాడ గుంటూరుకు మార్చిననాడు, హైకోర్టును కర్నూలుకు shift చేయడానికి ఎక్కువ వీలుఉంటుంది. అపుడు విశాఖపట్నంలో University ఏలాగూ వుంటుంది; మధ్యప్రాంతాల్లోరాజధానివుంటుంది;కర్నూలులో హైకోర్టు వుంటుంది. జాతిఐక్యతకు భంగంలేకుండా ఏప్రాంతంవారికీ అసంతృప్తి లేకుండా వీటిని పరిష్కారం చేయగలుగుతారు. ఆంధ్రరాష్ట్రం ఐకమత్యంతో పురోగమించగల దని మనవి చేస్తున్నాను. అందుచేత ప్రభుత్వం ఈసవరణను ఒంగీకరించడం మంచిది అని మనవి చేయుచున్నాను. ప్రభుత్వంలోని మంత్రులు అంగీకరించక పోవచ్చు. వారు వారి స్థానాలను నిలుపుకోవాలి. లేకపోతే విశాఖపట్నంలో హైకోర్టు వుండాలనే ప్రతిపాదనేవచ్చి వుండేదికాదు. ఆప్రాంత శాసనసభ్యుల్లో ప్రాంతీయ దురభిమానాన్ని రెచ్చగొట్టి వారి సహకారంతో అధికారంలో వుండడానికే ప్రభుత్వం చూస్తోంది. ప్రతిసభ్యుడు ఒకవిషయం మరచిపోకూడదు. ప్రజలు మనలను ఎన్నుకున్నారంటే ఆంధ్రరాష్ట్రాన్ని ఐక్యపరచి రాష్ట్రాభివృద్ధి సాధిస్తారని ఆశించారు కాని ఈ రకంగా చీలికలు కలిగించి జాతిని విచ్ఛిన్నం కావించే విధానాలను అనుసరిస్తారని అనుకోలేదు. రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని, ప్రాంతీయాభిమానమును విడిచి ప్రతిశాసనసభ్యుడు, ఏపార్టీకి చెందిన వాడైనా, నిర్ణయించవలసి వుంటుంది. ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ తీర్మానాన్ని చాలా జాగ్రత్తగా పరిశీలించవలసి వుంటుంది. ఈ తీర్మానాన్ని ఓడిస్తేనే తప్ప ఈ బాధాకరమైన పరిస్థితులు పోవు. ఇది మన ప్రధానమైన కర్తవ్యం. నేను మనవి చేసే విషయం ఏమిటంటే, కమ్యూనిష్టులు, సోషలిష్టు పార్టీవారు ఇలా చెబుతున్నారని కాకుండా జాతికి మంచిని కలిగించే నిర్ణయం చేయువలసిందని అవతల శాసనసభ్యులను కోరు

[Sri T. Potharaju] [26th February 1954

చున్నాను అందరంకలసి గుంటూరులో హైకోర్టు పెట్టాలని నిర్ణయం చేస్తే శాశ్వతరాజధాని గురించి తరువాత ఆలోచించుకోవచ్చును. రాయలసీమ ప్రజలు కాని విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాప్రజలుకాని కాంక్షించేది చీలికలుకావు. రెండుకోట్ల ప్రజానీకాన్ని ఐక్యపరిచే విధానం కావాలి ఇక్కడ పరిపాలనలో కూర్చున్నవారు అనుసరించిన తప్పుడు పంథావల్ల ప్రాంతీయ దురభిమానాలు ఎక్కువైనాయి, ప్రభుత్వంవారు ఈ amendments అంగీకరిస్తే June, July అనేది పెద్ద సమస్యకాదు. విశాఖపట్టణంలో వున్నమాత్రం భవనాలు గుంటూరులో లేవా? విజయవాడలో లేవా? శ్రీబాగుపాక్టు గురించి పెద్దగా చెప్పుకున్నారే! దాన్నిగురించి బహిరంగ సభల్లో ఇచ్చిన ఉపన్యాసాలు ఏమైనాయి? ఈనిర్ణయంలో వున్న కుట్ర అర్థమవుతూనే వుంది శ్రీబాగ్‌పాక్టు ప్రభుత్వం అడ్డంగా పెట్టుకున్న కాగితం తప్ప వేరుకాదు. దీనిని గుర్తించి అందరు సభ్యులు వావిలాలవారి సవరణకు అనుకూలంగా వోటుచేయాలని కోరుచున్నాను.

Sri A. Niladrirao Reddi :—అధ్యక్షా! గవర్నమెంటు వారు తెచ్చిన యీ విశాఖపట్టణంలో హైకోర్టు పెట్టు తీర్మానమును నేను బలపరుస్తూ ఇప్పుడు హైకోర్టు విషయం యోచిస్తే రాజధాని మోస్తరుగా కాదు అని మనవిచేస్తున్నాను. హైకోర్టుకు ప్రత్యేకంగా మంచి వాతావరణం విషయమై యోచించవలసివుంటుంది. న్యాయవాదులు వాతావరణం మంచి బాగా వున్నప్పుడే బాగుగా యోచించగలరని తెలుస్తున్నది. విశాఖపట్టణం వాతావరణం గురించి ప్రతివారికి తెలిసినదే. ఈ కక్షలు ఎందుకో నాకు తెలియడంలేదు.

(ఒకసభ్యుడు):—మదనపల్లి వాతావరణం మాత్రం బాగుగాలేదా?

Sri A. Niladrirao Reddi :—మదనపల్లికంటేకూడా 100 రెట్లు విశాఖపట్టణం వాతావరణం బాగుంటుందని చెప్పగలను. అందుచేత విశాఖపట్నంలో వుండే వాతావరణంబట్టి అక్కడ హైకోర్టు పెట్టడం మంచిదని మనవిచేస్తున్నాను.

అదీగాక వెనుకబడిన జిల్లాలలో ఒకటయిన విశాఖపట్టణం, శ్రీకాకుళం వారి అభివృద్ధికొరకై రాయలసీమవారు, మధ్యదేశస్థులు వెనుకబడిన జిల్లాలవారిని సమర్థిస్తూ వారిని అభివృద్ధి చేయడానికి విశాఖపట్నంలో హైకోర్టును పెట్టడం సమర్థించాలని విజ్ఞప్తిచేస్తున్నాను

రెండోది శ్రీబాగు ఒడంబడిక. ఈ శ్రీబాగు pact ను అనుసరించి రాయలసీమవాసులు కోరినట్లుగా హైకోర్టు, రాజధానులలో వారు కోరినది యివ్వవలసివున్నది. వారు Capital కోరారు. అంగీకరించాము దీనిలో ప్రాంతీయ అభిమానం ఏమున్నదో నాకు అర్థంకావడం లేదు. హైకోర్టు విషయంలో ఏ స్థలం అనుకూలంగావుందో అక్కడ పెట్టటం మంచిది. విశాఖపట్నం అనుకూలంగావుంది. కాబట్టి విశాఖపట్నంలో హైకోర్టు పెట్టండి అని కోరుతున్నాను. నేను 640 మైళ్ళ దూరంనుంచి యీ రాజధాని అయిన కర్నూలుకు రాలేదా? అలాగే హైకోర్టుకు విశాఖపట్నం రావడానికి ఇతరజిల్లాలవారికి ఎందుకు అభ్యంతరం వుండాలి. శ్రీ సంజీవరెడ్డిగారు విశాఖపట్నం రాజధాని పెట్టడానికికూడా అనువైన ప్రదేశం అన్నారు, నిజమే. అక్కడ చాల బిల్డింగ్సు వున్నాయి. హైకోర్టు రాజధాని రెండూ అక్కడవున్నప్పటికీ మంచిదని నేను మనవిచేస్తున్నాను. అదే శోభస్కరంగా వుంటుంది. ఈ విశాఖపట్టణంలో హైకోర్టు స్థాపించే తీర్మానాన్ని సమర్థిస్తూ విరమిస్తున్నాను.

[At this stage Mr. Speaker resumed the Chair.]

Sri K. Ranga Rao :—అధ్యక్షా! ఈరోజుమనం ఆంధ్ర హైకోర్టు ఎక్కడవుండాలి అన్న సమస్యను చర్చిస్తున్నాం. మద్రాసు అసెంబ్లీలో మొట్టమొదటిసారి ఆంధ్రరాష్ట్ర రాజధాని సమస్య వచ్చినపుడు యీ రాష్ట్రరాజధానిగా కర్నూలు నిర్ణయించడంలో రాజకీయకుట్ర యిమిడి వున్నది. విశాఖపట్నం M. L. A. లు రాయలసీమ M. L. A. లు ప్రాంతీయ అభిమానం రెచ్చగొట్టి రాజకీయ జీవితాన్ని కలుషితపరిచారు. ప్రాంతీయ అభిమానం అనే పునాదులమీద యీ సమస్య పరిష్కరించదలచారు. విశాఖపట్నంకు ముఖ్యపట్టణాం తీసుకువెళ్లడానికి సాధ్యం కాదనిచెప్పి శ్రీ విశ్వనాథంగారు సర్కారులకు వ్యతిరేకంగా ప్రాంతీయ దురభిమానాలు పెంచారు. కాంగ్రెసు ఏనాడో అంగీకరించిన ముఖ్యపట్టణాం గుంటూరు - విజయవాడ. ప్రభుత్వం నియమించిన జస్టిసు వాంచూగారు తనరిపోర్టులో గుంటూరు-విజయవాడ ప్రాంతంలో ముఖ్యపట్టణాం పెట్టడం మంచిదని వ్రాశారని అందరికీ తెలుసు. విశాఖపట్నంలో ముఖ్యపట్నం పెట్టడం సాధ్యంకాదని రాయలసీమ ప్రాంతీయ దురభిమానాన్ని రెచ్చగొట్టి రాజకీయ కుట్ర ప్రారంభించారు. ఈ రోజు ప్రభుత్వంలో వున్నవారు జమీందారులకు నష్టపరిహారం యిస్తున్నారు. ఇది బీదప్రజల సుఖం ఆలోచించే ప్రభుత్వం

[Sri K. Ranga Rao] [26th February 1954

కాదు. ప్రజలు రోజు రోజు చైతన్యవంతం అవుతున్నారు. ప్రభుత్వం వేస్తున్న యీ ఎత్తులు ప్రజలు గ్రహించలేదనుకోవడం పొరపాటు. ఈ ప్రభుత్వం పదవిలో వుండేటందుకై యిలాంటి తప్పడడుగులు వేయడం విచారకరం. ఇలాంటి తప్పుడు చర్యలవల్ల రాజకీయ పలుకుబడి నాశనం కాకతప్పదు. విశాఖపట్నం చాలమంచి ప్రదేశమని చెప్పారు. కాని యీరోజున అన్నివిధాలా అభివృద్ధిచెందిన ప్రదేశం ఆంధ్రదేశంలో ఎక్కడున్నా ఉన్నదంటే అది గుంటూరు-విజయవాడప్రాంతమేఅనిచెప్పాలి. కర్నూలులో రాజధాని పెట్టించడానికి వోట్లు సంపాదించడంలో విశాఖ పట్నం M. L. A. ల్ని సంతోష పెట్టడానికి చేసినదియే యీ హైకోర్టు తీర్మానం. ఆనాటి వాగ్దానాలు చెల్లించుకోడానికే యీ నాడు ప్రకాశం పంతులుగారు యీ తీర్మానం ప్రవేశ పెట్టారు. ఈ కాంగ్రెసు ప్రభుత్వం అనుసరించేవిధానాలు ప్రజలయిష్టానికి వ్యతిరేకంగావున్నాయి. సమస్యను సరైన దృష్టితో చూడకుండా ప్రాంతీయ అభిమానాన్ని రెచ్చగొట్టడం చాల అభివృద్ధి నిరోధకరమైనపని అని విన్నవిస్తున్నాను. ఇది ప్రజల్ని మోసము చేయటంతప్ప మరొకటికాదు. దేశం అభివృద్ధి కావలస్తే యీనిర్ణయాన్ని వ్యతిరేకించాలని కోరుతున్నాను. శ్రీబాగ్ ఒప్పందంను అనుసరించి 3 పట్టణాలను అభివృద్ధిపరచాలని ఆ pact spirit గురించి విజయనగరంరాజాగారు చెప్పారు. శ్రీబాగు pact మీద గౌరవం వుంటే రాయలసీమలో హైకోర్టు పెట్టడానికి ఎందుకు పూనుకోలేదు. ఈ విశాఖపట్నంలో హైకోర్టుపెట్టాలన్న తీర్మానం ఎందుకుపెట్టారో యిప్పటికైనా అందరికీ అర్థం అవుతుందని నమ్ముతున్నాను. ఈ రాజకీయకుట్రల్ని అర్థంచేసుకొని ఆంధ్రదేశక్షేమం దృష్ట్యా కేంద్రంగావున్న గుంటూరులో హైకోర్టు పెట్టాలనే సవరణను బలపరుచమని విజ్ఞప్తి చేస్తూ విరమిస్తున్నాను.

Sri P. Venkatasivaiah:—అధ్యక్షా, ప్రభుత్వము దగ్గరనుంచి హైకోర్టు విశాఖపట్టణములో నెలకొల్పాలి అనే ప్రతిపాదన రావడము ఆశ్చర్యముగావుంది. క్రిందటిసారి Capitalను విశాఖపట్టణానికి మారుస్తామని చెప్పిన ప్రభుత్వము ఇప్పుడు అక్కడ హైకోర్టును నెలకొల్పాలని మరొక ప్రతిపాదనతో రావడము ఆశ్చర్యకరమైన విషయము.

శ్రీ బాగ్ పాక్టు నిజంగా ప్రజల దృష్టితో జరుపుకున్న పాక్ట్ కాదు. [illegible]జవ శంకరరెడ్డిగారి 'బోటివాండ్లు కొంతమంది తమ స్వప్రయోజ

నాలకు చేసుకున్న పాక్టు. ప్రజల శ్రేయోదాయాలకు చేసుకున్నదికాదు. రాయలసీమలో వున్న ప్రజలుకూడ ముందుకు వచ్చి రాజకీయరంగములో ప్రవేశించి వాండ్లకేమి కావాలో నిర్ణయము చేసుకోగల్గిన స్థితికి వచ్చినతరువాత ఆ pact నిజంగా రాయలసీమకు వర్తించవలసిన అవసరములేదు. అందుకనే శ్రీ బాగ్ పాక్టు ఏవో కొన్ని వర్గాలు తమ ప్రయోజనాలు ప్రజలందరియొక్క ప్రయోజనాలు అనుకొని, తమ ప్రయోజనాలు తీరితేనే ప్రజల ప్రయోజనాలు తీరుతాయని యీ ఒడంబడిక చేసుకున్నారు. అందువల్ల శ్రీ బాగ్ పాక్టు ఆలాంటివర్గాలకు సంబంధించినదే. న్యాయంగా Capital, High Court రెండు కూడ ఒకే మారు ఆలోచనచేసి ఎక్కడ రాజధాని, ఎక్కడ హైకోర్టు పెట్టాలి అని రెండుప్రదేశాలను ఒకేసారి నిర్ణయించాలి. అట్లుగాక Capital ను ఒకసారి, హైకోర్టును మరొకసారి నిర్ణయించడమనేది హాస్యాస్పదమైనది. మొత్తముమీద తెలుగుదేశంలో రాజకీయ, సాంఘిక భవిష్యత్తును నిర్ణయము చేయగలిగినటువంటి ఒక ముఖ్యమైనప్రాంతమును యీపథకములో లేకుండాచేయడంవల్ల ఆప్రాంతానికి అన్యాయముచేసారు అని ప్రత్యేకంగా చెప్పనవసరములేదు. ఆంధ్రదేశానికిమొత్తముమీదనే ఈరకమైన అన్యాయముజరిగింది Capital విషయముఇప్పటికికూడ temporary గనేవుంది. ఈ Temporary Capital ను మారుస్తారా? లేదా? యీ temporary Capital అనేది permanent ఔతుందనేసందేహమువుంది. Permanent Capital ను permanent High Court నుఎక్కడ వుంచడమనేది నిర్ణయముచేసివుంటే బాగుండును. Capital temporary గావుంది కాబట్టి హైకోర్టు temporary గా ఎక్కడవుండాలో నిర్ణయము చేసేటట్లైతే బాగుండేది. Capital temporary ఐనందున capital మారిన హైకోర్టు మారకపోవచ్చును. ఆంధ్రదేశము మొత్తముమీద High Court file ఎక్కువగా ఏప్రాంతమునుండి వస్తుందో consider చేసేటట్లయితే ఆంధ్రదేశములోవున్న జిల్లాలన్నింటిలో గుంటూరు, క్రిష్ణాలనుంచి వచ్చే file చాల ఎక్కువ. ఉమ్మడి మద్రాసురాష్ట్రములో ఒక్క గుంటూరు జిల్లానుంచి వచ్చే file 26% అని litigation కు సంబంధించిన వ్యవహారాలు తెలిసినవాండ్లు చెప్పారు. ఈలాంటి పరిస్థితులలో ప్రజల convenience చూడడము చాల అవసరము. గుంటూరులో హైకోర్టు పెట్టినట్లయితే నాలుగు మూలలనుంచికూడ ప్రజలు అక్కడికి త్వరగా వెళ్లడానికి సౌకర్యము వుంటుంది. అటువంటిది ఆలోచింపకుండా యిచ్చివుప్పుకునే

Sri P. Venkatasivaiah] [26th February 1954

పద్ధతులమీద మీరు కర్నూల్‌లో Capital పెట్టుకుంటే మావిశాఖపట్టణానికి హైకోర్టు పెట్టాలనే బేరాలు పెట్టారు.

The Hon. Sri T. Viswanatham:—అధ్యక్షా, నేను అలాంటి బేరాలు పెట్టలేదు. నేను అలాగు అనుకోలేదుకూడ. ఆకారణముచేత యీతీర్మానము పెట్టలేదు అటువంటి దురభిప్రాయాలు వుండకూడదని నాప్రార్థన.

Sri P. Venkatasivaiah:—ఇదివరకు యిల్లా ఒకసారి మద్రాసులో ఈరాజధానిని గురించి చర్చతీసుకొని వచ్చినప్పుడు కర్నూలులో పెట్టితే అక్కడ యింకొకటి పెట్టటానికి, పనికిరాదని ఎల్లాగు యీ Capital కర్నూల్‌లో వుండటం, అసహజంగా వుంటుందని-విశాఖపట్టణానికి Capital తీసుకొని వెళ్లాలనే తీర్మానానికి గా. శ్రీ టి. విశ్వనాథంగారు కారకులని అంటున్నాను. దానిని వారు కాదంటున్నారు. రేపుగూడ, దీనికి వీరే కారకులుగా వుండటానికి అభ్యంతరము ఏమీ వుండదు. పరిస్థితులు యీ రకంగా మారుతాయాని నాకు గట్టినమ్మకం. అందులో కాంగ్రెస్ రాజకీయాలలో బాగా మెలిగినవారు యిట్లా మాట్లాడటం, సహజమే

Mr. Speaker:—What the hon. Member says must be relevant.

The Hon. Sri T. Viswanatham:—నేను అదికాదని చెప్పినప్పుడు, ఆయన మనస్సులో ఏదో పెట్టుకొని, యిట్లా మాట్లాడటం బాగుండదు. అందువల్ల ప్రయోజనము లేదు.

Sri P. Venkatasivaiah:— వారు చెప్పారుగాబట్టి తాత్కాలికంగా ఒప్పుకుంటున్నాను. ఆంధ్రదేశములో High Court స్థలం నిర్ణయించేటప్పుడు తప్పకుండా ముందు Capital ను గురించి ఆలోచించటం అవసరం గనుక యీ High Court నిర్ణయం కూడా, తాత్కాలికంగా వుండాలని అంటున్నాను. న్యాయంగానైనా, High Court గుంటూరు ప్రాంతానికి రావలసిన అవసరం వుంది. అందుచేత, తాత్కాలికంగానైనా గుంటూరు ప్రాంతములో యీ High Court నెలకొల్పబడాలి. తరువాత final గా ఎక్కడ వుండాలనే సంగతి చూచుకోవచ్చునని నేను మనవిచేయుచున్నాను. కాబట్టి యీ విషయంలో యీ సవరణను బలపరుస్తున్నాను.

Sri Vavilala Gopalakrishnaiah:—ఈ High Court ను

ఆంధ్ర ప్రాంతములో పెట్టాలని చెప్పే తీర్మానము అందరికి సంతోష పూర్వకమైన విషయం. ఐతే, ఎక్కడ పెట్టాలన్న విషయంలోనే అభిప్రాయభేదము వస్తున్నది. వీలయినంత త్వరలో High Court ను ఆంధ్ర ప్రాంతములో పెట్టమని చెప్పాము. కేంద్రప్రభుత్వమువారు, యీ విషయములో తారీఖులు వెనుకకు జరుపుతున్నప్పటికీ కూడ వెంటనే July 1954 లోగా తేవాలని చెప్పారు. మొత్తంమీద ప్రభుత్వం యీ తీర్మానం తీసుకొని వచ్చినందులకు ప్రభుత్వమును అభినందిస్తున్నాను. ఎక్కడ హైకోర్టు పెట్టడము అనే సమస్య వచ్చినప్పుడు మాత్రం ఆలోచించవలసి యున్నది. భిన్నదృక్పథాలు వున్నాయి. విశాఖపట్నంలో విశ్వవిద్యాలయం పెట్టినప్పుడు, రాయలసీమవారికి, అభ్యంతరముగా వుంటూవచ్చింది. వీటి అన్నింటిని సమరసంగా తీసుకొని రావటానికి, శ్రీబాగ్ ఒడంబడిక తీసుకొని రాబడింది అంటున్నారు. అది ఒకవిధంగా జరిగింది. ఐతే, యీ రోజున, విశాఖపట్టణానికి High Court వస్తుందా, రాదా? అన్నప్పుడు శ్రీ సాగి సూర్యనారాయణరాజుగారు మాట్లాడారు. ఆంధ్రశాసనసభా సమావేశంలో మాట్లాడుట జరిగినప్పుడు "రాయలసీమవారికి రాజధాని యివ్వడానికి ఒప్పుకున్నాము. నేను High Court ను, తీసుకొని వస్తున్నానని" చెప్పారు అందువల్ల అంతకుముందే రహస్య ఒడంబడికలు జరిగినవని తేలుతున్నది. వివాదాల కోసం నేను యీ విషయాలు చెప్పటం లేదు.

High Court ను కూడ తాత్కాలికంగా ఒకచోట పెట్టమని చెప్పుతున్నాను. కాని, ఎక్కడపెట్టాలన్న ప్రశ్నవస్తుంది. శ్రీబాగ్ ఒప్పందం కొన్ని ముఖ్యవిషయాలు చెప్పింది.

"It is agreed that the location of the University, the Headquarters and the High Court may advantageously be in different places, so as not to concentrate all civic importance at the same centre. Accordingly, it is agreed that while the University may continue to be where it is, the High Court and the metropolis be located in suitable places in the coastal districts and the Rayalaseema, the choice being given to the Rayalaseema".

ఆ పద్ధతులు ఆలోచించుకొనటానికి ఇది ఎక్కడవుండాలంటే విశాఖపట్నంలో మాత్రం వుండటానికి వీలులేదు. రాజధానిగా వుండేచోట, వుండటానికి అసలు వీలులేదు. ఎక్కడవుండటం అన్న సమస్య వచ్చినప్పుడు అన్నిప్రదేశములుచూచి శ్రీ వాంఛూగారు చెప్పారు.

అసలు High Court ఎక్కడ పెట్టినా నాకుపూర్తిగావిమీాపనిలేదు-నేను గూడ క్లయింటును అయితేతప్ప. కృష్ణా, గుంటూరు జిల్లాలో ఆర్థిక స్తోమత ఎక్కువ గనుక అక్కడ కోర్టుపనులు ఎక్కువగా వుంటున్నవి. ఉదాహరణగా గౌ. శ్రీ మంత్రిగారు చెప్పారు. పంచాయితీ బోర్డు ఎలక్షనుల తాలూకు చాలా writ కేసులు జరుగుచున్నవని చెప్పారు. ఆ కేసులు ఎక్కువగా ఎక్కడ జరుగుచున్నవో తెలుసుకుంటే తెలుస్తుంది

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలు రెండూ కలుపుతే చాలా విస్తీర్ణంఅయిన జిల్లాల అన్నమాటసిజము. అక్కడ 256 కేసులువున్నవి.

| | | | |
|---|---|---|---|
| విశాఖపట్నం<br>శ్రీకాకుళం | ... | 256 | కేసులు |
| తూర్పు గోదావరి | ... | 285 | ,, |
| పశ్చిమ గోదావరి | ... | 267 | ,, |
| క్రిష్ణా | ... | 195 | ,, |
| నెల్లూరు | ... | 95 | ,, |
| చిత్తూరు | ... | 69 | ,, |
| అనంతపురం | ... | 69 | ,, |
| కడప | ... | 85 | ,, |
| కర్నూలు | ... | 64 | ,, |
| గుంటూరు | ... | 421 | ,, |

421 మంది కేసులు పెట్టుకొన్నవారిని దూరంగా ఉన్న విశాఖపట్టణం చుట్టూ తిప్పడం మంచిదికాదు. రాయలసీమలో కేసులు లేవా అని శ్రీ కృష్ణమూర్తిరావు గారు అడిగారు రాయలసీమలో కేసులు ఉన్నాయి. రాయలసీమలో referred cases, appeals అన్నీ వున్నవి నిజమే. గుంటూరు జిల్లావారు litigants అంటారు. మేము లిటిగెంట్సు అనవచ్చు. అయితే ఒక విషయం తీసుకోండి. గుంటూరును యేవైపునుండైనా, అటు శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలనుండి, యిటు రాయలసీమ జిల్లాలనుండి 12 గంటల కాలములో చేరుకోవచ్చును. ఇక నెల్లూరు కృష్ణాజిల్లాలకు చాలదగ్గర. రెండవది రైలుఖర్చుకూడా చాలతక్కువ. అధమం 10 రూపాయలకన్న హెచ్చురైలు టిక్కెట్టు ఖరీదు ఖర్చుకాదు. రైలుఖర్చు 10 రూపాయల లోపలనే గనుక అందరికీ లాభదాయకంగావుంటుంది. నెల్లూరు, కృష్ణా,

గోదావరి జిల్లాలవారికి దగ్గరగానువుంది, రైలుఖర్చుతక్కువ, తక్కువ కాలంలో చేరుకోవచ్చు అందువల్ల ఏ place లో మంచి భవనాలు అన్నీవున్నాయని ఆలోచిస్తే, గుంటూరు అన్నివిధాలా తగినదిగా కనిపిస్తుంది. ఈనాడు "పట్టాభి" నగరం అనేది కట్టారు. అక్కడ ఒక్కొక్క భవనమునకు 35 వేల రూపాయలవరకు ఖర్చుపెట్టి కట్టారు. అక్కడ ఈసౌకర్యాలు అన్నీవున్నాయి. అందువల్ల గుంటూరులో హైకోర్టు పెట్టడం చాలా బాగుంటుందని, అక్కడ యీ సౌకర్యాలు అన్ని వుంటాయని నేను చెప్పుతున్నాను.

ఇకపోతే కర్నూలులో పెట్టుటకు యెందుకు propose చేశానంటే మేము శ్రీవాంఛూకు విజ్ఞాపన యిచ్చినప్పుడు గుంటూరు-విజయవాడలో capital పెట్టమని, High Court ను కర్నూలులో పెట్టమని చెప్పాము. ఇవ్వాళ కర్నూలులో హైకోర్టుపెట్టమని అంటున్నాను. కారణం యేమిటంటే హైకోర్టు, రాజధాని ఒకేచోట యెందుకువుంచరాదని శ్రీకట్జూగారుచెప్పారు. ఆనాడు శ్రీశంకరరెడ్డిగారితో కూడచెప్పాను. మేము వాంఛూగారికి రిపోర్టు యిచ్చినప్పుడు కర్నూలులో హైకోర్టు పెట్టమని చెప్పాము. ఈనాడు హైకోర్టు యెక్కడపెడదాము అనిఅంటే హైకోర్టు అక్కడ యిక్కడ గాకుండా Capital వున్నచోటనే High Court కూడాయీ కర్నూలులోనే వుంటే బాగుంటుందని చెప్పి యిప్పుడు ఈకర్నూలు సవరణను propose చేశాను.

అందువల్ల యిప్పుడున్న పరిస్థితులన్నింటిని మొత్తంగాసమగ్రంగా ఆలోచించి నట్లయితే గుంటూరునగరంలోనే High Court ను పెట్టడం మంచిదని చెపుతూ, అక్కడ చాలాసౌకర్యాలు వున్నాయి కనుక, ఆ విధంగా గుంటూరు సవరణ తీర్మానమును అందరూ బలపర్చవలసినదిగా కోరుతూ విరమిస్తున్నాను.

Sri B. Krishnamurthy Rao :— అధ్యక్షా, ప్రభుత్వము ప్రతిపాదించిన హైకోర్టు తీర్మానమును నేను బలపరుస్తున్నాను. ఈ దినము శ్రీ బాగ్ ఒడంబడికను వ్యతిరేకించి నటువంటివారు అనేక రకరకాలుగా విమర్శిస్తున్నారు. ఒక్కటే ఒక్క విషయం మనం గుర్తించినట్లైతే, యిందులో యేవిధమైన రాజకీయ కుట్రలు చేసే ఉద్దేశం ప్రభుత్వపక్షానికి లేదని ఖచ్చితంగా తెలుపవలసి వస్తోంది. ఆనాడు తాత్కాలిక రాజధాని నిర్ణయ సమస్యకు సంబంధించి

[Sri B. Krishnamurty Rao] [26th February 1954

శాసనసభా సమావేశము జరిగినప్పుడు, ఆ సమావేశమునకు అధ్యక్షత వహించినటువంటి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు, విశాలాంధ్ర నిర్మాణం దృక్పథంతో యీ తాత్కాలిక రాజధానిని కర్నూలులో యేర్పాటు చేస్తున్నాము అని అన్నారు. హైదరాబాద్‌కు దగ్గరగా వున్నదనేగాని శ్రీబాగ్ ఒడంబడికను మన్నించాలనే భావంతో కాదు అని ఆయన అన్నారు. ఆ తీర్మానమునకు బద్ధులైన రాయలసీమ ప్రజలందరూకూడా పరోక్షంగా యిది అమోదించి, విశాలాంధ్ర రాష్ట్రము అవతరించేవరకు శాశ్వత రాజధాని విషయమై శ్రీబాగ్ ఒడంబడికను అమలుపర్చుట కష్టము అని అంగీకరించారని మాత్రమే తెలుసుకోవాలి. ఆవిధంగా ఆనాడు యీ నిర్ణయం జరిగింది.

అందులో, శ్రీ బాగ్ ఒడంబడిక ప్రకారము, High Court లేకపోతే రాజధాని, యేదో ఒకటి కావాలని కోరితే, అది రాయలసీమ వారికి యివ్వాలని వున్నది. ఈ పదకొండు జిల్లాల, మూడు తాలూకాలతో కూడిన ఆంధ్రరాష్ట్రము యేర్పరచే పద్ధతిలో, ఆ శ్రీబాగ్ ఒడంబడిక అమలులోకి వస్తుంది. మనదృక్పథం అది కాదు ప్రభుత్వ పక్షంవారు ప్రతిపక్షంవారు యిద్దరి దృక్పథము కూడా విశాలాంధ్రస్థాపనతో కూడిన దృక్పథం. విశాలాంధ్ర యేర్పడేవరకు తాత్కాలిక నిర్ణయం చేసుకోవడం అవసరమని అధ్యక్షులువారైన శ్రీ ప్రకాశం పంతులుగారు సెలవిచ్చారు. ఆనాడు శ్రీ వాంఛూ యిచ్చిన report లో కూడ తాత్కాలిక రాజధానికి అనువైన స్థలము విశాఖపట్నం అని తెలిపి యున్నారు. మా మిత్రులు ప్రతిపక్షంలో వుండేవారు రాయలసీమ వాస్తవ్యులు అయిన నాగిరెడ్డిగారు శ్రీబాగ్ ఒడంబడిక విషయంలో యెక్కువగా మాట్లాడారు, వారికి సమాధానము చెప్పవచ్చును. రాయలసీమలో రాజధాని వుండాలనే తీర్మానాన్ని కృషీకార్ లోక్‌పార్టీవారు మద్రాసులో చర్చించుటకు సమావేశమైనప్పుడు, రాయలసీమ శాసనసభ్యులు సమావేశమైనప్పుడు నేను వెళ్ళలేదు. తిరుపతి ముఖ్యపట్నంగా చేసుకొని పెట్టమంటే, నేను రావడానికి వీలులేదని, తాత్కాలిక రాజధాని విశాఖపట్నంలో పెట్టడం అనేది మంచిదని చాలారోజులవరకు నేను మాట్లాడాను. అదృష్టవశాత్తో, దురదృష్టవశాత్తో, యీనాడు విశాఖపట్టణంలో హైకోర్టు పెట్టడం జరిగితే అదృష్టవశాత్తు అని మేము అనుకొంటున్నాము, దురదృష్టవశాత్తు అని ప్రతిపక్షసభ్యులు చెప్పవచ్చు.

26th February 1954] [Sri B. Krishnamurty Rao]

ఇక హైకోర్టు మద్రాసులో వుంచడము సబబుకాదు. మనకు అక్కడ అధికారం లేనప్పుడు, మరొకచోటకు యెక్కడైనా తరలించ వలసి ఉన్నందున వాతావరణం చక్కగా ఉన్న ప్రదేశం కావడంచేత, యీనాడు High Court కు కావలసిన buildings వున్న కారణంవల్ల విశాఖపట్నంలో తాత్కాలిక హైకోర్టు నిర్ణయం చేసుకోవడం అవసరము. అయినప్పటికిన్నీ, గుంటూరు అంటే యీ ప్రభుత్వము తీవ్ర దృష్టితో చూస్తున్నదనిన్నీ, ఆ ప్రాంత ప్రజలపై కక్ష సాధించడానికి, ఆప్రాంతంనుండి కమ్యూనిష్టు సభ్యులు గెలిచివచ్చారనే దృక్పథంతో యీప్రభుత్వం యెత్తువేస్తున్నారని అనేక అభాండాలను ప్రతిపక్షంవారు వేస్తున్నారు.

అయితే మరొకచిన్నవిషయం తెలియజేస్తున్నాను. మా రాయల సీమలో వుండి, కమ్యూనిస్టు పార్టీనాయకుడైన శ్రీ నాగిరెడ్డిగారు రాయలసీమకు ముఖ్యపట్నం వస్తే, projects రావని చెప్పారు.

Sri T. Nagi Reddi :—అధ్యక్షా, ఒక చిన్నమనవి. మేము చెప్పినది, ప్రాజెక్టులు రావు అనికాదు. ఈ రాజధానిని రాయలసీమలో పెట్టినట్లయితే అనవసరఖర్చులు అగును కాబట్టి, ప్రాజెక్టుల నిర్మాణమునకు అవసరమయ్యే డబ్బువుండదు అని, ప్రాజెక్టులు రావు అని చెప్పాము. ప్రాజెక్టులు రాయలసీమకు రావు అనే అంత అవ్యక్తభావాన్ని మేము యెన్నడూ వ్యక్తపర్చలేదు.

Sri B. Krishnamurty Rao :—వారు చెప్పినదినిజమేకావచ్చు. నేను ఒకవేళ పొరబడితే దిద్దుకొంటాను. నాది తప్పే అనుకుంటాను. రాయలసీమలో తాత్కాలిక రాజధాని లేక హైకోర్టు యేర్పడినంత మాత్రాన్న ఒరగబడకబోయే ప్రాజెక్టులుకూడా రాయలసీమలో లేవు. ఆనాడు బ్రిటిషువారు వారి కార్యక్రమములో తుంగభద్రా ప్రాజెక్టు కట్టుటకు పూనుకున్నా, యీనాడు అది, ఆంధ్రరాష్ట్రమునకు సమిష్టిగా వున్నా, మైసూరుకు వెళ్లిపోయింది. ఈనాడు నందికొండ ప్రాజెక్టు, మరి యేయితర పెద్దపెద్ద ప్రాజెక్టులు కట్టినా, కృష్ణారెగ్యులేటర్ బ్రిడ్జి కట్టినా దానికి రెండువందలకోట్లు రూపాయలు ఖర్చుపెట్టినా! అన్నీకూడా కృష్ణా-గుంటూరులలోనే ఖర్చు కావడానికి వీలవుతుంది. మిగతా

జిల్లాలలో ఖర్చు కావడానికి బ్రహ్మాండమైన ప్రాజెక్టులు యేమీ లేవని చెప్తున్నాను. మాచిత్తూరుజిల్లా చాలా వెనుక బడిన ప్రాంతము. ఒకవైపున తుంగభద్రానది నీళ్లురావు. మరొక వైపున కృష్ణా, గోదావరి నదుల నీళ్లు మాకురావు. మరి Capital యెక్కడ వున్నా అక్కడవున్నా మాకేమీరాదు. మాకు minor irrigation schemes తయారుచేసి, 18 లక్షల జనాభాగల మాజిల్లాకు 20, 30 లక్షల రూపాయలు ఖర్చుపెట్టవలసి వస్తుంది. అంతకన్న యెక్కువ ఖర్చుపెట్టడానికి అవసరములేదు. కాబట్టి స్వతహాగా సృష్టికి ప్రతికూల మైనట్టిన్ని, మీకు ప్రతికూలమైన ప్రదేశంల్లోనే యీతాత్కాలిక రాజ ధానిని యెక్కడవుంచాము. ఈసమస్యపై ఆ ప్రాంతాల్లో విభేధాలు కొద్ది తీవ్రరూపంగా దాల్చాయి. ఏప్రాంతంమీద విద్వేషముతో కూడిన ఆలోచన ప్రభుత్వానికి లేదని నేను చెప్తున్నాను. రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా, రాష్ట్రాభివృద్ధికోసం, యెంతెంతో ఖర్చుపెట్టడానికి ప్రభుత్వము పూనుకొన్నదని మీకందరకు తెలుసు ఒకగంట ప్రశ్నోత్తరాలసందర్భంలో, నందికొండ ప్రాజెక్టు సమస్య విషయమై చర్చజరిగినప్పుడుకూడా, యీనాడు యే యే ప్రాంతాల్లో యెక్క డెక్కడ, యెంతెంత డబ్బు ఖర్చుపెట్టవలసివున్నదో అంటే, అదంతా కృష్ణా-గుంటూరు ప్రాంతాలలోనే అనిస్పష్టమైంది. అయినా ఆ ప్రాంతాల్లో అంత ఖర్చు పెడుతున్నారన్నా మాకు ద్వేషంలేదు. కర్నూలులో రాజధాని పెట్టగూడదు, హైకోర్టు విశాఖపట్నంలో పెట్టకూడదు అని శ్రీనాగిరెడ్డిగారు యీనాడు ఒక సభలో వుపన్యసిస్తూ ఒక తీర్మానాన్ని తయారుచేయించారు గుంటూరు ముఖ్య పట్టణమని ఆనాడు పేరుపెట్టారు. పోతే గత సమావేశంలో ఎంతో తీవ్రంగా తర్జన భర్జనలు జరిగినపుడు అది రాయలసీమవారేమీ గుర్తించలేదా ? శ్రీ ప్రకాశం పంతులుగారు యీనాటికైనాగుర్తించాలి. అట్లాగుర్తించినవా రెవ్వరూ వారి స్వానుభవమును మరచిపోలేరు. ప్రతిపక్షానికి ఒక ఖచ్చిత మైన రాజకీయ జవాబుచెప్పవలసివుంది. ఈ తాత్కాలిక రాజధాని నిర్ణయము విషయంలో మేమునీతికికట్టుబడివుంటూ సిద్ధాంతాలను ఆచర ణలోపెడ్తూ ముందడుగువేస్తూవచ్చాము. ఇందులో యేవిధమైన రాజకీయ కుట్రలూలేవు.

మరొక చిన్నవిషయము యేమిటంటే, మద్రాసులోవుండే ఆఫీసుల ట్రాన్స్ఫరు గూడా పరిపాలనా సౌకర్యములు తొందరగా జరుపడానికి,

వాటిని గుంటూరులో నెలకొల్పితే మంచిదని నా అభిప్రాయము. అందువల్ల సభ్యులందరినీ ఆలోచించమని నామనస్య పూర్వకమైన సమాధానమువస్తే బాగుంటుందని, నా అభిప్రాయమును చెప్పుతున్నాను. నేను వయస్సులో చిన్నవాడినైనా ఒక సూచన యిస్తున్నాను. ఇప్పుడు మద్రాసులో వుండే కార్యాలయముల నిమిత్తమై చెల్లించబడే నెలకు రు 15,000 ల అద్దె ఖర్చుపెట్టినప్పటికీ కూడా, ఆఫీసు files మాత్రము కదలడంలేదని చెప్పుతున్నాను. అందువల్ల గుంటూరు యిక్కడకు దగ్గర కాబట్టి, ఆ ప్రాంతమునకు యీ కార్యాలయములను తాత్కాలికముగా తరలించి, నెలకొల్పినట్లైతే, అక్కడవున్న ప్రజలపై మనకుగాని, ప్రభుత్వానికిగాని, యే విధమైన కక్ష లేదని నిరూపించుటకు కక్షవుందనే వాదనకు తావులేకుండ చేయడానికి వీలవుతుంది.

విశాఖపట్నంలో హైకోర్టు అనే తీర్మానమును బలపరుస్తూ, మద్రాసులో వుండే కార్యాలయములను కూడా గుంటూరులో పెట్టవలయునని కోరుతూ, యిందులో యిప్పుడు రాష్ట్రంలో వుండే, ఒకప్రాంతంపై మరొక ప్రాంతానికి, ఒక జిల్లాపై మరొక జిల్లాకు, ఒక తాలూకాపై మరొక తాలూకాకు, ఒక మనుష్యునిపై మరొక మనుష్యునకు వుద్రిక్తమైన ద్వేషభావములను విడనాడవలెనని, యివి యెవరు సృష్టించారను దానిపై వాదోప వాదాలకు తావీయడం అనవసరము అని, వారి సందేహాలను నివృత్తిచేయుటకు ప్రయత్నము చేస్తామని చెప్పుతున్నాను. కనుక అందరి ప్రజలకు మనకుగూడ శాస్త్ర సేవచేయుటకే యీ ప్రభుత్వము కృతనిశ్చయముతో నున్నదని నా అభిప్రాయము. కావున, యీ తీర్మానమును అందరూ బలపర్చవలసినదని కోరుతూ, నాకు మాట్లాడుటకు అవకాశమిచ్చిన అధ్యక్షులవారికి నా కృతజ్ఞతాపూర్వకమైన అభివందనమును తెలుపుతూ యింతటితో విరమిస్తున్నాను.

**Sri K. V. Vema Reddi:**—అధ్యక్షా, ప్రకాశం పంతులుగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని బలపరుస్తూ కొన్నివిషయాలు మీకు తెలియజేయుదలచుకున్నాను. ముఖ్యంగా శ్రీ విజయనగరంరాజాగారు యింకను అనేకమంది కాంగ్రెసుసభ్యులు ఉపన్యసించారు. ఇందులో రాజకీయ ఎత్తులు వున్నవనిన్నీ యిందులో ఏదోకుట్రవున్నదనిన్నీ కొంతమంది ఆరోపణలు చేశారు. అయితే నా అభిప్రాయములో యీతీర్మానము ప్రతిపాదించినదానివల్ల కుట్రయేమియు లేదు. ఏలాంటి రాజకీయఎత్తులు

[Sri K. V. Vema Reddi] [26th February 1954

కూడా లేవు. తరువాత ఏవిధమైనరాజ్యాంగ కారణములు లేవని నేను
స్పష్టముగా చెబుతున్నాను. హైకోర్టు విశాఖపట్టణములో నిర్ణయించాలని
యీతీర్మానాన్ని ప్రవేశపెట్టారు. విశాఖపట్టణం మీకందరికీ తెలుసు.
శ్రీవాంఛూగారి నివేదికలోగూడా విశాఖపట్టణమే చాలాఅనుకూలమైన
ప్రదేశమనిన్నీ, వాతావరణం బాగుంటుందనిన్నీ శీతోష్ణస్థితి పరిస్థితులు
కూడాబాగుంటవనిన్నీ, భవనాలువున్నవనిన్నీ, ఈకారణములచేత విశాఖ
పట్టణంలో పెట్టాలని సూచించారు, కాని ఒకవిషయంమాత్రం నిజమని
అంటున్నాను. విశాఖపట్టణం మనఆంధ్రరాష్ట్రానికి ఒకకోనభాగమున
వున్నది. రాయలసీమకుకొంత అనుకూలంగావుండదు. రాయలసీమకు
విశాఖపట్టణమునకు ఆరువందల మైళ్లదూరము వుంటుంది. విశాఖ
పట్టణమునకు యీ హైకోర్టుకు పనిగా ప్రజలు, కక్షిదార్లు పోవాలంటే,
రాయలసీమనుంచి వెళ్లేటప్పుడు అనేక వ్యయప్రయాసలకు గురిఅవుతారు.
ప్రయాణము చేయటానికి గూడా రెండు దినములుపోను, మరి రెండు
దినములు రాను పడుతుంది. పైగా ఆపనిని నిర్వహించుకోటానికి యింకను
రెండుమూడు దినములు పడుతుంది ఇదంతా ప్రజలకు కష్టతరముగానే
వుంటుంది. మరియు రాయలసీమలో సివిల్ litigation తక్కువ.
క్రిమినల్ litigation మాత్రం ఎక్కువగావుంటుంది. మొత్తముమీద
ఎవైనా interim orders కావాలంటే, అవి వెంటనే తెచ్చుకొనుటకు
చాలా యిబ్బందికరంగా వుంటుంది. ఈవిషయములో నేను ఒకసూచన
చేయదలచుకున్నాను. ఏకారణంచేతనైనా, విశాఖపట్టణములో హైకోర్టు
పెట్టటానికి నిర్ణయిస్తే, ఒక division bench యీ రాయలసీమలో సరి
యైన ప్రదేశములో ఏర్పాటుచేస్తే బాగుంటుంది. కక్షిదార్లకు న్యాయ
వాదులకు చాలా సౌకర్యంగా వుంటుంది. రాయలసీమలో న్యాయ
వాదుల సంఘాలుగూడా ఒక తీర్మానంచేశారు. ప్రాంతీయ దురభిమానం
అనుకోకుండావుంటే, న్యాయవాదులు కోరికనుబట్టి అనంతపురంలో యీ
division bench ఏర్పాటుచేస్తే, రాయలసీమ వాసులకు అన్నివిధాల
సౌకర్యంగా వుండగలదు. ముఖ్యంగా కక్షిదార్లకు, న్యాయవాదులకు
చాలా మేలుచేసిన వారవుతాము. ప్రభుత్వమువారు దీన్నిగురించి ప్రత్యే
కంగా ఆలోచించాలని కోరుతున్నాను. శ్రీ బాగ్ ఒడంబడికను యీ
నిర్ణయంద్వారా భగ్నపర్చడ మవుతున్నదని కొందరు అంటున్నారు.
ఆకారణంచేత, ఏదో మారుమూలనున్న విశాఖపట్టణానికి హైకోర్టును
తీసుకొని పోవాలని అంటున్నారు గనుక రాయలసీమలో హైకోర్టువద్దు,

26th February 1954] [Sri K. V. Vema Reddi]

గుంటూరుకు కాపిటల్ కావాలని అన్నారు. కాని విశాఖపట్టణం నిర్ణయం ధర్మము, న్యాయసమ్మతమైనదని నా అభిప్రాయము. ఒకవేళ సభ్యులందరు కలసి గుంటూరులోనే హైకోర్టు వుండాలని నిర్ణయించినట్లైతే, ముఖ్యమంత్రిగారైన శ్రీ ప్రకాశం పంతులుగారు ఆవిషయాన్ని కూడా కొంచెము యోచన చేస్తారని ఆశిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

Sri G. Nagabhushanam:—Mr. Speaker, Sir, the problem of locating High Court is really a very delicate and complicated one. Anyhow, Government have given notice that they have decided to locate Andhra High Court at Visakhapatnam. I welcome the decision. Several suggestions have been put forward from the opposite side against the Government's decesion. Serious allegations against the party in power have been made stating that there is a a conspiracy to take the High Court to Visakhapatnam. Curious arguments have been advanced against locating High Court in Visakhapatnam. In fact, such arguments have been advanced when the question of location of capital was raised. Apart from those controversies, I would place before the House the observations made in Wanchoo's Report which has recommended Waltair as suitable for the location of the High Court. Now that the location of the temporary capital has been settled, I consider the location of the Andhra High Court at Vizagapatam. is just Justice Wanchoo in his report has said that Waltair has beautiful buildings and surroundings and it has a good sea-beach, and it has a cool and smooth atmosphere. When it is necessary for dispensation of justice these are all essential facts for the location of a Hight Court. No doubt several arguments have been advanced from the opposite side. One of them is that Visakhapatnam is not centrally situated. Further, topographically, Visakhapatnam, has a better claim than any other place. I am not speaking now as one belonging to the party in power. The place has a psychological and cultural atmosphere of its own. It is a cool place, it is devoid of political heat, bustle and noise as of other places, in Andhra State. So it is very well suited for the location of High Court. I may say, it is an ideal place. Judges require a calm place to think and decide cases. So from all points of view, Visakhapatnam is better suited for the location of the High Court.

[Sri G. Nagabhushanam] [26th February 1954

Sri Vavilala Gopalakrishnaiah cited facts and figures showing the number of appeals filed in the High Court coming from the several districts of Andhra State, and he concluded from that that Visakhapatnam could not be a place for the location of the High Court as the number of appeals filed is much smaller tham Guntur. But, may I point out to him that the High Court which is to be located is only an appellate court; it has no original jurisdiction; so, the parties to the suits need not go to the High Court, only the records move from the lower courts to High Court. So the material point advanced by Sri Vavilala Gopalakrishnayya falls to the ground. I once more repeat that the High Court being only an appellate court it does not involve any inconvenience or expenditure. So, taking all these things into consideration and also taking an impartial view of things, I think Visakhapatnam is ideally located in Andhra Desa to be the seat of High Court.

Again, Sir, let us consider for a moment why the Opposition side want Guntur to be the place for the High Court to be located. One reason is that since it has been declared that temporary Capital of the State should not be there, they are determined that the High Court already should be located there irrespective of other considerations. But what is the real reason underlying that argument is that a large number of members of the Communist Party have been returned from Guntur District. This kind of bringing political factors to bear on the decision of important issues is against the government of the State. This kind of mud-slinging one party against the other is against all democratic canons.

Coming to the subject under consideration here, I say, Government have done a wise thing in deciding to have the High Court located at Visakhapatnam. But it is told, that by such a step, we, people in Rayalaseema will be far away from Visakhapatnam; for it is nearly 600 or 700 miles from this side of Rayalaseema. For that, I propose a practical solution. For we can copy that what is obtained in Travancore Cochin State and Utter Pradesh. In those states, one of the Division Benches of the High Court has been located one in Travancore and one in Lucknow. Now, Anantapur is a central place for Rayalaseema; one of the Division Benches of Andhra High Court may be located there for disposal of Criminal and Civil appeals. Till now in Rayalaseema

there were only criminal appeals. But of late, civil litigation is on the increase with the economic improvement in Rayalaseema. It is essential to locate the Division Bench at Anantapur; since, most of the cases are referred trials and appeals have to be preferred within ten days, and so, it serves the purpose. Therefore, Anantapur is most suitable for the location of a Division Bench. The Rayalaseema litigant public will welcome it. Finally, Sir, I thank you for giving me an opportunity to speak on this occasion.

Sri D. Ramabrahmam:—అధ్యక్షా! ఇప్పుడు మనం, మన ప్రభుత్వంవారు High Court విషయమై ఆలోచించుకోవాలి. ఇంత వరకు కొందరు సభ్యులు మాట్లాడారు. శ్రీ బాగుపాక్టును మనం అమలు పరచకపోయినా దానిలోని కొన్ని అంశములనైనా అమలు పరచడం లేదు. మనం మద్రాసు Assembly లో చర్చచేసుకొన్న సందర్భంలో శ్రీబాగ్ పాక్టును అమలుపరచాలని మా రాయలసీమవాసులు చెప్పారు. ఇంతవరకు చాలామంది పెద్దలు దీనిని అమలుజరపాలి అని చెప్పారు. దీనిని అమలుజరిపి రాయలసీమకు రాజధానిని యివ్వాలని స్పష్టంగా ప్రకటించారు. కాని మనం ఇంతవరకు శ్రీబాగ్ పాక్టులోని ఒక షరతును కూడా మనం పాటించి ఉండలేదు. పైగా ఇప్పుడు ఈ హైకోర్టును తీసుకుపోవడం జరుగుతోంది. అక్కడ University ఉందని, కొందరు అంటున్నారు. మనం అన్నీ తాత్కాలికంగా ఏర్పాట్లు చేసుకుంటు న్నాము. మనం అన్ని ఏర్పాట్లు తాత్కాలికమైన ఏర్పాట్లు అంటూ చేస్తున్నాము కాని శ్రీబాగ్ పాక్టును ఆమలు జరపడం మాత్రం అసలు జరగడంలేదు. విశాఖపట్టణంలో University ఉన్నదనే నెపంతో దానిని అచ్చట ఉంచకూడదని అంటారు కొంతమంది. మనం అన్ని ఏర్పాట్లను త్వరత్వరగా చేయవలసివచ్చినది. అందుచేత మనం అన్ని ఏర్పాట్లు ఎంతసేపూ తాత్కాలిక మనే పేరుతోనే చేస్తున్నాము. ఇవుడు మనం కర్నూలులో capital కాని రేపు హైకోర్టుకాని అన్నీకూడా తాత్కాలికమే. మనకు విశాలాంధ్ర వచ్చిన తరువాత మన Capital, High Court, Hyderabad కు వెళ్లిన తరువాత అక్కడ వసతి చూసు కొని అక్కడ permanent గా ఏర్పాట్లు చేసుకుందాము. అప్పటివరకూ మనంచేసే ఏర్పాట్లన్నీ తాత్కాలిక మంటున్నారు. అలాగే తాత్కాలికంగా రాజధానిని రాయలసీమలోనున్న కర్నూలులో ఏర్పాటుచేశారు. తరువాత హైకోర్టును తాత్కాలికంగా విశాఖపట్ట

ణంలో నెలకొల్పడానికి ఒక ప్రతిపాదనను ప్రభుత్వం తీసుకువచ్చినారు. శ్రీబాగ్ పాక్ట్ ననుసరించి మా రాయలసీమలో తాత్కాలికంగా రాజధానిని పెట్టుతున్నామన్నారు. అసలు నిజంగా మనం శ్రీబాగ్ పాక్టును అమలు జరపడంలేదు. అసలు తాత్కాలికంగానే కర్నూలులో రాజధాని ఏర్పాటు చేయవద్దది. అందువల్ల High Court విశాఖపట్టణంలో పెట్టినట్లైతే అది మా రాయలసీమ వాసులకు చాలాదూరమని తెలిసి కూడా ఒప్పుకున్నాము. అది ఒక మూలనుండి మాకు 6 నూరులమైళ్ళ దూరమున్నాకూడా అక్కడికి వెళ్ళి రావడమునకు ఆలస్యమైనా, ఒప్పుకున్నాము. ఇప్పుడు ఇక్కడ మన కృష్ణమూర్తిరావుగారు మాట్లాడినప్పుడు నాగిరెడ్డిగారు ఆంధ్రరాష్ట్రం ద్రవ్యాన్ని ఎక్కువగా ఖర్చుపెట్టకూడదని చెప్పారు. అట్లాగే విశాఖపట్నంలో High Court పెడితే హైకోర్టును బాగా నడవుకోవచ్చునని మేము ఇప్పుడు ఈ ఏర్పాట్లు చేస్తున్నాం అని చెపుతున్నాను. అక్కడ న్యాయమూర్తులు ఉండడానికి అనువైన వాతావరణం ఉంది. వారు చాలా ఓర్పుతో తీర్పులు చెప్పవలసిన పనికూడా ఉంది. ఇప్పుడు గుంటూరుగాని, విజయవాడగాని చూస్తే వాతావరణ పరిస్థితి బాగాలేదు. వాళ్లకు ప్రశాంత పరిస్థితులు కావలసి ఉంది. ఇప్పుడుమన ఆంధ్రదేశంలో ఉన్న ప్రదేశాల్లో విశాఖపట్నమే దానికి తగిన పట్టణం. చాలా మంది న్యాయమూర్తుల అభిప్రాయం కూడా ఇదే. అందువల్ల మనప్రభుత్వం బాగా ఆలోచించుకొని విశాఖపట్నంలో పెడుతున్నారు. కట్టడాలు లేనిచోట కట్టడాలన్ని కట్టినదాన్ని మార్చడానికి వీలులేదు. వెంటనే మనహైకోర్టు ఎక్కడ బిల్డింగ్స్ ఉండి వాతావరణం బాగుంటుందో అక్కడపెట్టి దాన్ని నడుపుకోవాలని ప్రకాశం పంతులుగారు ఈ తీర్మానాన్ని పెట్టారు. అంతేకాని గుంటూరువారిమీద, బెజవాడవారిమీద కసి తీర్చుకొనడానికి కాదని నేను చెపుతున్నాను. అట్లాగే మద్రాసులో మన ఆఫీసులు చాలాఉన్నాయి. రెవెన్యూబోర్డు ఆఫీసుంది; ఇంకా ఇతర ఆఫీసులు చాలాఉన్నాయి. వాటన్నిటినికూడా వెంటనే విజయవాడ గుంటూరుల్లో బిల్డింగులు ఉంటే అక్కడికి మార్చడానికి ప్రయత్నం చేసుకోవచ్చు. ఇవన్నీకూడా తాత్కాలిక ఏర్పాట్లు కాబట్టి తరువాత మనం పెర్మనెంట్ ఏర్పాట్లు చేసుకోవచ్చు. ప్రతిపక్షంలో ఉండేవాళ్లు ప్రభుత్వ పక్షంలో ఉండేవాళ్లు ఒక రౌండ్ టేబిల్ సమావేశం ఏర్పాటు చేసుకొని మనమంతా ఒక ఏకాభిప్రాయానికి

వచ్చినచో దాన్నిబట్టి మనం నిర్ణయించుకోవచ్చు. అదైనా విశాలాంధ్ర రాకపోతే దానిని మనం అలా నిర్ణయించుకోవచ్చు. అందుచేత విశాఖపట్నంలో మన కాపిటలును, హైకోర్టును కూడా నడుపుకోవచ్చు. అక్కడ అన్నివసతులూ ఉన్నాయి. అందుచేత మనమందరం కూడా ఏమీ భేదాభిప్రాయాలు లేకుండా విశాలాంధ్ర వచ్చేట్లు పనిచేయాలి. ఇప్పుడు మద్రాసు రాష్ట్రంలో ఉన్న అరవ వారు చిత్తూరు జిల్లాలో ఉన్నటువంటి కొన్ని ప్రాంతాలను లాగడానికి ప్రయత్నం చేస్తున్నారు. కాని మనలో ఎవరూకూడా అటువంటి వాటి విషయంలో శ్రద్ధచేయకుండా మనం ఎంతసేపూ యీcapital మీద హైకోర్టు మీద వాదాలు చేసుకొంటుంటే పరిస్థితులు చేయిజారిపోతే ఏమీ ప్రయోజనం ఉండదు. అందుచేత మనం అందరంకూడా పార్టీదృష్టి పెట్టుకోకుండా మనచేయి జారిపోయిన బళ్లారినికూడా తెచ్చుకొనేట్లు చూడాలి. అందుచేత ఈ తాత్కాలిక హైకోర్టు తీర్మానాన్ని అందరూకూడా ఒప్పుకోమని ప్రార్థిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri D. Seetharamayya :—అధ్యక్షా! ఆంధ్రరాష్ట్ర రాజధాని విషయంలో చర్చసాగించినప్పుడు శ్రీబాగ్ పాక్ట్‌ను ఎంతో బలపరుస్తూ దాన్ని గౌరవించాలని పెద్దలంతా ఆపాక్టుకు ప్రచారము చేశారు. కాబట్టి వారంతా చెప్పిన ముఖ్యమైన విషయాన్ని ఈరోజున హైకోర్టును విశాఖపట్నములో పెట్టడంద్వారా ఎలా అగౌరవపరుస్తున్నది తెలుస్తున్నది. అసలు శ్రీ బాగ్ పాక్టు ప్రకారం యూనివర్సిటీ ఒక ప్రదేశంలోను హైకోర్టు ఒకప్రదేశంలోను, రాజధాని, ఇంకోప్రదేశంలోను ఉండాలని దానిలో ఉంది. ఈనాడు యిందుకు వ్యతిరేకముగా చేయడం భావ్యంకాదని చెపుతున్నాను. ఈవిధంగా చేయవలసినఅవసరం కాంగ్రెస్ మంత్రివర్గానికి ఎందుకు వచ్చిందో నాకు బోధపడ్డంలేదు. ఏవిషయంలో అయినా దూరదృష్టితో ప్రవర్తిస్తే ప్రజలు అంతాకూడా సంతోషిస్తారు. ముఖ్యంగా చిత్తూరు జిల్లావిషయం మనంచూస్తే రాజధాని దానికి చాలా దూరంలోఉంది. పోనీ హైకోర్టుఅయినా దానికి దగ్గరగా పెడతారు అనుకుంటే దీన్ని ఇంకా దూరంగా నెట్టుచున్నారు. శ్రీ రామబ్రహ్మం గారైనా, కృష్ణమూర్తిరావుగారైనా, కాంగ్రెస్ శాసనసభ్యులు ఎవరైనా యిలాగే అంటున్నారు.

Sri G. Nagabhushanam:—Sir, on a point of information. The Communist Party which believes in the Stalin

[Sri G. Nagabhushanam] [26th February 1954

constitution do not believe in owning private immovable property. I am interested in the location of the High Court which deals with the right to private property.

Sri D. Seetharamaiah :— శ్రీ నాగభూషణంగారు తరువాత ఈ ప్రశ్న వేయవచ్చు. "చిత్తూరు జిల్లా ప్రజలందరకు కూడా హైకోర్టు విశాఖపట్నంలో పెట్టడం వల్ల చాలా కష్టం కలుగుతుంది. ప్రజలకు ఎన్ని కష్టాలొచ్చినా పరవాలేదు. హైకోర్టుకు కావలసిన వాతావరణం కొంత విశాఖపట్నంలో ఉంది కాబట్టి అక్కడ పెడితే బాగుంటుందని, చెప్పారు. జడ్జీలయొక్క కష్టసుఖాలు చూచేవారు ప్రజలయొక్క కష్టసుఖాలకోసం గుంటూరు, విజయవాడల్లో ఎందుకు పెట్టకూడదని నేను అడుగుతున్నాను. గుంటూరుచూస్తే అందరికీ మధ్యలో ఉన్న ప్రదేశం, బిల్డింగ్సు ఉన్నాయి. అది వేడి ప్రదేశం ఎండలెక్కువని కొందరన్నారు. అన్నిచోట్ల ఎండలు ఉన్నాయియని మనకు తెలుసు. అంతమాత్రంచేత అక్కడ హైకోర్టు పనికిరాదని చెప్పడం భావ్యంకాదు. ఈ హైకోర్టును గుంటూరులోనే పెట్టాలని విశాఖకన్నా అదే చిత్తూరుజిల్లా ప్రజలకు అనుకూలంగా అందుబాటులో వుంటుందని, అందువల్లనే గుంటూరులో High Court పెట్టాలన్న సవరణను బలపరుస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri S. Narayanappa :—అధ్యక్షా, సోదర సభ్యులారా! మద్రాసు నుంచి హైకోర్టును తరలించి ఆంధ్రప్రాంతంలో ఏస్థలంలో ఉంచితే బాగుంటుందనే సంగతి సమగ్రంగా సాకల్యంగా మంత్రివర్గం యోచించి విశాఖపట్నంలో పెడితే ఆంధ్రప్రజానీకానికి వీలుగా వుంటుందని ఈనాడు హైకోర్టు తీర్మానాన్ని మన ముఖ్యమంత్రిగారు ఇక్కడ ప్రవేశపెట్టారు. మద్రాసు శాసనసభలోగాని, ఆంధ్ర శాసనసభలోగాని ఆంధ్రరాజధాని విషయం చర్చ జరిగినప్పుడు, మొన్న జరిగిన ఆరునెలల బడ్జెటు సమావేశంలోను రాజధాని ఖర్చులపై ఇచ్చిన ఉపన్యాసంలో కర్నూల్లోనే హైకోర్టు పెడితే ఆనిర్ణయాన్ని తమపార్టీవారు బలపరుస్తారు అని నాగిరెడ్డిగారు చెప్పారు. రాయలసీమలో ఉన్న ప్రజానీకాన్ని మభ్యపెట్టటానికి ప్రారంభంలో హైకోర్టు అనంతపురంలో వుండాలని చెప్పినవారు [illegible] కాని, కొంతకాలం జరిగినతరువాత కర్నూల్లో హైకోర్టు పెడ

తాం అని కూడా వారు చెప్పారు. ఈరెంటికి విరుద్ధంగా ఈనాడు గుంటూరులో హైకోర్టు స్థాపనాన్ని తమ పార్టీ చేస్తున్న తీర్మానం...

Sri T. Nagi Reddi:—On a point of personal explanation, ఇక్కడ ఖర్చుపెడుతున్నాము కాబట్టి హైకోర్టు ముఖ్యపట్టణముకూడా ఇక్కడే పెట్టమని మా ఉద్దేశ్యంకాదు. ఇక్కడ ఖర్చుపెడుతున్నాము. కాబట్టి హైకోర్టు ఇక్కడపెట్టి ముఖ్యపట్టణం గుంటూరు విజయవాడలో పెడదామన్నాము.

Sri S. Narayanappa :—ముఖ్యపట్టణం ఇక్కడ తాత్కాలికంగా యేర్పడిన తర్వాత హైకోర్టుకూడా ఇక్కడేపెడితే ఖర్చులు తగ్గుతాయని చెప్పారు. ఇప్పుడు మార్పుచేసి అంటున్నారు. మద్రాసులోవున్న High Court ను కర్నూలుకు తరలించటానికి ఎంతఖర్చవుతుందో విశాఖ పట్టణానికి మార్చడానికి కొంతఖర్చులు తగ్గవచ్చును. ఎందుకన అక్కడ జమీందార్ల భవనాలు ప్రభుత్వభవనాలు చాలినన్ని వున్నాయి. చల్లని ప్రదేశం. శ్రీవాంఛూగారుకూడతమరిపోర్టులోఆప్రదేశంలో High Court పెట్టడానికి ప్రశస్థమైన ప్రదేశమని చాలా బాగుంటుందని చెప్పారు. న్యాయపరిశీలన జరిపే ప్రదేశం ప్రశాంతమైనదిగావుండాలి, న్యాయవాదులకుకూడా అన్నివిధాలా సౌకర్యంగా వుంటుంది. కాబట్టి దీసిని ప్రాంతీయ అభిమానాలకుగాని రాజకీయాలకుగాని ముడిపెట్టకుండా ముఖ్యమంత్రిగారు యావత్తు విషయాలూ యోచించి ఈప్రతిపాదనను సభలో ప్రవేశపెట్టారు. ఇది రాయలసీమలోవున్న ప్రజలుగాని, రాయలసీమ ప్రతినిధులుగాని సర్కారు ప్రజలతో యేర్పరచుకున్న శ్రీబాగు ఒడంబడికను ఏవిధంగాను భగ్నపరిచేదిగాలేదు.

ప్రతిపక్ష సభ్యుల ఉపన్యాసములలో ప్రభుత్వ పక్షసభ్యులు శ్రీబాగు ఒడంబడికను భగ్నపరుస్తున్నారని చెప్పారు. శ్రీబాగు ఒడంబడికలోని షరతులను వారు అర్థంచేసుకున్నట్లు లేదు. శ్రీబాగ్ ఒడంబడికలోవున్న షరతులు చదువుకుంటే "కోస్తాజిల్లాలవారు రాయలసీమ ప్రజల ఆమోదంతో హైకోర్టుగాని ముఖ్యపట్టణంగాని తమప్రాంతంలో నెలకొల్పుకోవచ్చును." అనే ఒక condition కూడ వుంది. కాబట్టి ఆవిధమైన condition ను ప్రభుత్వం భగ్నపర్చలేదు. ఇది రాయలసీమ

[Sri S. Narayanappa] [26th February 1954

ప్రజలయొక్క హక్కులనేమాత్రము భంగపర్చినట్లు కాదు కాబట్టి హైకోర్టును నెలకొల్పే విషయంలో వివేకం, విజ్ఞానం గల సభ్యులు ఎక్కువకాలాన్ని వెళ్ళబుచ్చకుండా అన్ని విధాలా సౌకర్యాలు, సౌలభ్యం వున్న విశాఖపట్టణంలో నెల కొల్పడానికి దోహదము కలుగజేయాలని కోరుతున్నాను. రాయలసీమ ప్రాంతాలలో వున్న న్యాయవాదులుగాని ప్రజానీకంగాని విశాఖపట్టణానికి అంత దూరగమన ప్రయాసలకు పోనక్కర లేకుండా ఒక డివిజనల్ బెంచిని రాయలసీమలో యేర్పాటు చేస్తే బాగుంటుంది. దానికోసం ప్రత్యేకంగా అసెంబ్లీలో ప్రతిపాదించనవసరము లేకుండా Executive Order ద్వారా చెయ్యవచ్చు. దీనికి అనంతపురం అన్ని విధాలా తగి వుంది. అది మా జిల్లాఅనిగాని డెప్యూటీ ముఖ్యమంత్రిగారి జిల్లా అనిగాని ఇదినాగిరెడ్డిగారికి కూడా అనుకూలమేనని అభిమానంతో చెప్తున్నానని అనుకోకుండా డివిజనల్ బెంచి అనంతపురంలో పెట్టమని దానిని అన్ని అర్హతలు వున్నాయని ఆశిస్తూ కమ్యూనిష్టు సభ్యులు కూడా యీ సల హాను ఆమోదించాలని కోరుతున్నాను. విశాఖపట్టణంలో High Court ను నెలకొల్పే ప్రతిపాదనను నేను సమర్థిస్తున్నాను. High Court స్థాపన విషయంలో ప్రభుత్వంవారుగాని, కాంగ్రెసువారుగాని దిగజారుడు విధానం అవలంబించలేదు. అయితే ప్రతిపక్షంవారు తమ నిర్ణయాలు ఎప్పటికప్పుడు మార్చుతూ అనంతపురంలో పెట్టిన బాగుండు నని అనంతపురం ప్రజలను మభ్యపెట్టుటకు చెప్పిరి. ఇప్పుడు మార్పు చేసినారు. ఈ విషయం అక్కడి ప్రజలు గుర్తించ గలుగుతారు.

An hon. Member :—ఉరవకొండలో ఎందుకు డివిజనల్ బెంచి పెట్టకూడదు.

Sri S. Narayanappa :—ఉరవకొండలోకూడా పెట్టించవచ్చు. మీరంతా ఆమోదిస్తేగా. దానిని ఒక తాలూకా కేంద్రంగాను, తర్వాత జిల్లా కేంద్రంగాను చేసి హైకోర్టు డివిజన్ బెంచినికూడా పెడితే చాలా సంతోషిస్తాము. కాని విశాఖపట్టణం తీర్మానాన్ని సభ్యులు సమర్థించవలయునని కోరుచున్నాను.

*Discussion on the future programme.*

Mr. Speaker:—చర్చ ఇంతటితో ఆపుచేద్దాము. రేపు $3\frac{1}{2}$ గంట లకు వాయిదా వెయ్యమని శ్రీ వెంకటేశ్వర్లుగారు చెప్పారు. $3\frac{1}{2}$ లగా యుంతు 7 గంటలవరకు పెడదామా?

26th February 1954]

The Hon. Sri N. Sanjeeva Reddi:—రేపు మొత్తం చర్చనే close చేస్తే మంచిది. కాని ఈదినం చాలామంది సభ్యులు హైదరాబాదు పోతున్నారు. ఈరాత్రికి చేరుతారు. తిరిగి రేపు వుదయం అక్కడ బయలుదేరితే తప్ప ఇక్కడికి రాలేరు. వారికి యిబ్బంది కలగకుండా రేపు 6½ గంటలవరకు general discussion పెట్టుకుని, ముఖ్యమంత్రి గారి సమాధానం సోమవారం పెట్టి ఆతర్వాత వోటింగు పెట్టుకుంటే బాగుంటుంది. ఆవిధంగా యేర్పాటు చెయ్యమని కోరుతున్నాను.

Mr. Speaker :—The House sits from 3-30 to 6-30 p. m. tomorrow. The Chief Minister will reply on Monday.

Sri T. Nagi Reddi:— ఈ విషయంలో నన్నుకూడా కాస్త చెప్పనివ్వండి.

Mr. Speaker:—మీ పార్టీతరఫున కొందరుమాట్లాడారు. అవతల పార్టీతరఫున కొంతమంది మాట్లాడారు, There will be one more speaker from your party. From the Independents and other parties some more members will have to speak and then the Chief Minister should reply.

Sri T. Nagi Reddi :—ఈరోజున జరిగిన చర్చ అట్టే బాగుండ లేదు. ఇటువైపు ముగ్గురు వరసగా మాట్లాడినతర్వాత అటువైపుముగ్గురు వరసగా మాట్లాడారు. దీనివల్ల విమర్శ సక్రమంగా జరగడానికి సావకాశం వుండదు. ఒక పక్షంలో ఒకరు మాట్లాడాక రెండవ పక్షంలో మరొకరు మాట్లాడితే బాగుంటుంది. ఇప్పుడు అవతలిపక్షంవారు వరసగా ముగ్గురు నలుగురు మాట్లాడిన points ను వ్రాసుకున్నాను. వీటన్నింటికి సమాధానం చెప్పడానికి నాకు సావకాశం కావాలి. కాబట్టి రేపు discussion లేకుండా సోమవారం పెట్టుకుంటే సరిపోవచ్చు.

Mr. Speaker:—Let us sit from 3-00 to 6-00 p. m. tomorrow and postpone Chief Minister's reply and voting to Monday as we cannot postpone the whole debate to Monday.

Sri T. Nagi Reddi :—రేపటి చర్చ పూర్తిఅయిన తర్వాత సోమవారం సంగతి ఆలోచిద్దాము రేపుచర్చ కొనసాగించడానికి మాకేమీ అభ్యంతరంలేదు. లేదా వోటింగుకూడా రేపే పూర్తిచేద్దామన్నా మాకు అభ్యంతరంలేదు.

The Hon. Sri T. Viswanatham :—మీాటింగువిషయంకాదు. మేము introduce చేయవలసినవి రెండుమూడు బిల్లులున్నాయి-3వ తేదీ శెలవువుంటుంది. 5వ తేదీనుంచి బడ్జటుసమావేశం ప్రారంభం అవుతుంది. ఈ చర్చలసందర్భంలో కొంత accommodation యిచ్చినమాట నిజమే కాని ఇంకా దూరమైపోతే తర్వాత కార్యక్రమానికి కష్టం అవుతుంది.

Sri T. Nagi Reddi :—ఇప్పుడు plain గా చెప్పుతున్నాను ఏమంటే రేపు చర్చలు జరిపి వోటింగు సోమవారానికి Postpone చేద్దాము. దానికి నా అభ్యంతరంలేదు. సోమవారం ఒక్క ముఖ్యమంత్రి గారి సమాధానంతో పూర్తిచేద్దాము అనేదే నా అభ్యంతరం. సోమ వారం నేను ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత వోటింగు పెడితే నాకభ్యంతరం లేదు.

Mr. Speaker :—చివరికి దీనిమీాద చేసుకునే నిర్ణయం ఏమిటి ?

Sri Vavilala Gopalakrishnaiah :—రేపు పూర్తి చేస్తే బాగుంటుందండి.

Sri R. Siddanna Gowd :—ఎక్కువ సభ్యులకు మాట్లాడడానికి అవకాశం యివ్వడంకోశం 3 గంటలకే కలిస్తే బాగుంటుంది. హైదరా బాదు పోయినవాళ్లకోసమని మరునాడు వోటింగు పెట్టుకోవచ్చు.

The Hon. Sri N. Sanjeeva Reddi:-అయితే రేపు ఎన్నిగంట లకు పెడతారో చెప్పండి.

Sri Vavilala Gopalakrishnaiah :— రేపు మొత్తం లేకుండా చేసి సోమవారం పెట్టుకుంటే బాగుంటుంది. రేపుమొత్తం Complete చేస్తారా బోసీ ?

Sri R. Siddanna Gowd :—రేపు 3 గంటలకే కలుసుకుంటే ఎక్కువమందికి అవకాశం ఇవ్వడానికి వీలువుంటుంది.

Mr. Speaker:— 3 గంటలనుంచి $6\frac{1}{2}$ గంటలవరకు పెట్టు కుందాం.

Sri T. Nagi Reddi:—నేను ఈ పద్ధతికి ఖచ్చితంగా ఒప్పుకోను అని చెబుతున్నాను. నిన్న ఖచ్చితంగా ఒక agreement కు వచ్చాం. మావాళ్లందరిని రేపు రమ్మన్నాను. రేపు 12 గంటలకు 1 గంటకు

రాత్రిఅంతా నిద్రలేకుండా వాళ్లు వస్తారు కాని అందరికి ఉపయోగంగా Monday నాడు close చేద్దాం అని ప్రముఖ్యమంత్రిగారు సూచిస్తే అంగీకరించారు. Monday నాడు Chief Minister గారు మాత్రమే మాట్లాడి తరువాత వోటింగు జరగాలి అన్నారు. Monday నాడు చర్చ జరిగితే మాకుకూడా chance ఇవ్వాలి అన్నారు. దానికి మీరు. (విశ్వనాథంగారు) ఒప్పుకోలేదు. నీవు రేపేమాట్లాడి తీరాలి, ఎల్లుండి మాట్లాడ్డానికి వీలులేదు అనే అభిప్రాయం ఎందుకురావాలి? పూర్తి అయితే రేపు అంతా పూర్తి కావాలి, Chief Minister గారి reply, వోటింగుతో సహా చర్చ సోమవారం వరకు సాగితే ఆనాడే ముగించవచ్చును.

Sri G. Latchanna:—ఈ ఖచ్చితమైన అభిప్రాయాలు ప్రభుత్వం వారికి ప్రతిపక్షం వారికి తప్ప ఎవరికీలేవా? ఆవిషయం ఎవరికీ అవసరం లేదా?

Mr. Speaker:—రేపు సాయంత్రం 3½ గంటలనుండి 6½ వరకు సమావేశం అవుతాము.

The House then adjourned to meet again at 3-30 p. m. the next day. (27-2-1954)

---

# APPENDIX I

## PAPER PLACED ON THE TABLE OF THE HOUSE

(Vide answer to starred question No. 161 put by Sri K. Govinda Rao, at the meeting of the Assembly held on 26—2—1954.)

*Clause (a) of the question*:—The Chemudu Estate was taken over by the Government under the Madras Estates (Abolition and Conversion into Ryotwari) Act, 1948, on 12th January 1951. Subsequently, the landholders filed writ petitions and after they were finally disposed of by the High Court, Madras, the Government assumed management of the estate with effect from 31st December 1952.

*Clause (b) of the question —Pay*—Under rule 2 (3) (a) of the rules framed by Government under section 6 (2) of the Madras Estates (Abolition and Conversion into Ryotwari) Act, 1948, an ex-estate employee who is proposed to be retained in Government service is paid, pending the final fixation of his pay, at the rate at which or in the scale in which he drew pay immediately before the management of the estate was assumed by the Government. If, however, subsequent to 1947, there has been any enhancement of pay otherwise than by way of normal increments, he will be paid only at the rate or according to the scale of pay prevalent in 1947, the normal increments after 1947 alone being allowed. As and when the reorganization of the staff in the estate is completed, the estate employees who are finally retained are paid the scales of pay to which the corresponding categories of Government servants are eligible.

*Dearness allowance*:—The Government have ordered that the retained estate staff in the taken-over estates are eligible to dearness allowance at the rates applicable to Government servants.

*Clause (c) of the question:*—Yes.

*Clause (d) of the question:*—The details of pay and dearness allowance now being drawn by the ex-estate employees of Chemudu estate are as follows:—

| | *Pay* | *Dearness allowance* |
|---|---|---|
| | RS. | RS. |
| Revenue Inspector, Lankalapalem | 45 | 8 |
| Revenue Inspector, Munagapaka | 25 | 4 |
| Surveyor | 40 | 4 |
| Higher Grade attender | 15 | 4 |
| Clerk | 15 | 4 |
| Peon | 5 | 2 |

Proposals for the reorganization of the staff in this estate have not yet been finalized. Pending such reorganization the employees in this estate could be paid only at the rates at which they were being paid by the landholder before the notified date. As soon as reorganization of the staff is completed, they will be paid, as in the case of other estates in regard to which reorganization has been completed, at the scales of pay to which the corresponding categories of Government servants, are eligible. Regarding Dearness Allowance, the staff are being paid only at the rates which prevailed in the estate before the notified date and the question why they are not being paid at the rates applicable to Government servants is under investigation.

P. KRISHNIAH NAIDU,
*Assistant Secretary to Government.*

# APPENDIX II

(Vide answer to starred question No. 183 put by Sri P. Venkatasubbaiah at the meeting of the Assembly held on 26—2—1954)

*Clause* (*a*)—Inams are classified into the following nine classes :—

(1) Those held for the support of religious institutions and for services connected therewith ;

(2) Those held for the purpose of public utility ;

(3) Those held for the support of works of irrigation yielding public revenue ;

(4) Those held by Brahmans and other religious classes for their personal benefits ;

(5) Those held by the families of poligars and those who filled hereditary offices under former Governments.

(6) Those held by the kinsmen, dependants and followers of former poligars and zamindars ;

(7) Those held by persons connected with the former general police of the country ;

(8) Those held for village revenue and police service ; and

(9) Those held by the artizans of various descriptions for service due to village communities.

Quit-rent on inam lands which have been enfranchised have been fixed on the following principles during the Inam Enquiry. The exact rates are however not readily available:—

(1) If the inamdar had the prospect of having a competent heir, the quit-rent levied was one-eighth of the then existing or estimated assessment on the land or similar lands in the same village.

(2) If the inamdar had no competent heir but only a terminable heir (such as a widow), one-fourth the assessment was fixed as quit-rent; and

(3) If the inamdar had no heirs and there was no prospect of any heir, quit-rent equal to half of the assessment was charged.

The Inam Commissioner was however given the option to fix quit-rent at one general rate per acre instead of a proportion of the assessment.

*Clause* (*b*)—The answer is in the affirmative. Even in cases in which the quit-rent including the jodi subject to which the grant was originally made happened to be higher than the assessment on similar lands, only the full assessment on the land is collected and the excess over the assessment is remitted as a fixed remission.

G. SATYANARAYANA—5—1—195[illegible]
Assistant Secretary to Government